



నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
ఆదివారం 14-1-2024 పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం

### వైసీపీ జీవోలను
## భోగి మంటల్లో వేసిన టీడీపీ నేతలు
### పనికి రాని వస్తువుల్లా జీవోలు
### మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, జనవరి 13, మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వ జీవోలను భోగి మంటల్లో వేసిన టిడిపి నేతలు భోగి మకర సంక్రాంతి సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో శనివారం సంక్రాంతి సంబ రాలు జరిగాయి. ఈ సందర్భంగా ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ భోగిమంటల్లో పనికి రాని వస్తువులను వేస్తారని, 4 ఏళ్ల 9 నెలలుగా పనికిమాలిన ప్రభుత్వం వుందని, ఎందుకూ ఉపయోగంలేని వైసిపి పాలనను, వారిచ్చిన జీఓ లను కాల్చి దగ్ధం చేశామన్నారు. మునిగిపోతున్న నావలాంటి పార్టీ వైసీపీ అని, సురక్షితంగా బయటపడటానికి అనేక మంది వీడిపోతున్నారని చెప్పారు. స్వపక్షంలో వున్న వారు వైసీపీలో ఉక్కపోతకు గురవుతున్నారని, ఎంఎ లకు కూడా జగన్ ను కలిసే అవ కాశం ఇవ్వడంలేదనన్నారు. కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ జగన్ ను రెండు సార్లే కలిశానని స్వయంగా చెప్పారంటే పరిస్థితి ఊహించుకో వచ్చన్నారు. ఈనెల 20 నుంచి జగన్ ప్రజాయాత్రలు చేయబోతున్నారని, భీమిలి నుంచిప్రారంభిస్తారట...ప్రజల నుంచి చీత్కారాలు తప్పవని ఎద్దేవా చేశారు. జగన్ ను ఇంటికి పంపడానికి ఒక చారిత్రాత్మక అవసరం కోసం టిడిపి జనసేనలు కలిశాయని, ఫైనల్ మెనిఫెస్టో సిద్ధంచేయబోతున్నాయని చెప్పారు. వంశీ కూడా రాజీనామా చేసి రాసిన లేఖ చూశామని, అందరూ ఎదుర్కొంటున్న సమస్యలు మిగతా 2లో

## అంబేడ్కర్ స్మృతివనం అపూర్వం
### ఈ నెల 19న ప్రారంభించనున్న సీఎం జగన్
### వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్
### రూ.400 కోట్లతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ప్రభుత్వం



**శ్రీకాకుళం/నరసన్నపేట, జనవరి 13, మేజర్‌న్యూస్:** విజయవాడ స్వరాజ్ మైదానంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ స్మృతివనాన్ని ఈ నెల 19న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రారంభిస్తారని వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం ఆయన విలేకరుల సమావేశంలో పార్టీ ఎస్సీ సెల్ విభాగా నేతలతో కలిసి మాట్లాడారు. 18.81 ఎకరాల స్థలంలో రూ. 400 కోట్లతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అంబేడ్కర్ స్మృతివనం, కాంస్య విగ్రహ నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని చెప్పారు. అంబేడ్కర్ విగ్రహం ఎత్తు 125 అడుగులు కాగా, పాదపీఠం ఎత్తు 85 అడుగులు అని, దీంతో మొత్తం విగ్రహం ఎత్తు 210 అడుగులు ఉంటుందన్నారు.ప్రపంచంలో ఇదే అత్యంత ఎత్తయిన అంబేడ్కర్ విగ్రహం అన్నారు. స్మృతివనంలోని అంబేడ్కర్ ఎక్స్పీరియన్స్ సెంటర్, కన్వెన్షన్ సెంటర్, మినీ థియేటర్, ఫుడ్ కోర్టు, చిన్నారులకు ప్లే ఏరియా, గార్డెన్లు, మ్యూజిక్ ఫౌంటెయిన్, వాటర్ ఫౌంటెయిన్లు కూడా సీఎం జగన్ ప్రారంభిస్తారని వివరించారు. స్మృతివనం ప్రారంభో త్సవాన్ని రాష్ట్ర పండుగలా నిర్వహిస్తున్నారన్నారు. ప్రపంచంలోనే అద్భుతమైన కళాఖండంగా డాక్టర్ బీఆర్ మిగతా 2లో

## కుటుంబ సమేతంగా సంక్రాంతి జరుపుకోండి..!
### జూదం...గ్యాంబ్లింగ్ ఆటల జోలికెళితే సహించం
### పేకాటకు స్థలాలు..ఇళ్లు ఇచ్చినా సీజ్ చేస్తాం
### అసాంఘిక శక్తుల ఆటలు సాగనివ్వం
### నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ రవి శంకర్



**విశాఖపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగను భక్తి శ్రద్దలు, సాంప్రదాయాలతో కుటుంబ సభ్యులతో కలసి జరుపుకోవాలని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ రవి శంకర్ కోరారు. అలా కాకుండా అసాంఘిక కార్యకలాపాలతో జరుపుకోవాలని చూస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నగరంలో ఎక్కడైనా కోడిపందాలు, పేకాట, బల్లాటలు, ఇతర గాంబ్లింగ్ ల నిర్వహుకుల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్య ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందనీ, సంఘ వ్యతిరేక కార్యకలాపాలైన కోడిపందాలు, జూదం, బల్లాటలు డబ్బు పణంగా పెట్టి జూదం ఆడుతున్న వారు, సులభంగా డబ్బు సంపాదించవచ్చనే దురాశతో పందాలు కాసే వారిని వదిలేదని లేదన్నారు. ఇలాంటి వారి వల్ల శాంతి భద్రత సమస్యలుతో పాటు వారి కుటుంబాలు విచ్ఛిన్నం అయ్యే అవకాశం ఉందన్నారు. నగరంలో ఎక్కడ కోడిపందాలు, జూదం నిర్వహించకుండా వుండేందుకు నగర శివారు పోలీసు స్టేషన్లతో పాటూ అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో గతంలో వీటిని నిర్వహిస్తూ, ఆడుతూ పట్టుబడిన వారు మరల వాటి జోలికి వెళ్లకుండా బైండోవర్ మిగతా 2లో

### 15న విశాఖకు పార్లమెంటరీ
## స్టాండింగ్ కమిటీ రాక
### పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో చర్చ

**విశాఖపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్ :** ఈ నెల 15న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ విశాఖపట్నం రానుందని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రమేష్ బిధూరి ఛైర్మన్ గా వ్యవహరించనున్న ఈ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తరఫున 21 మంది లోక్ సభ నుంచి, 10 మంది రాజ్యసభకు చెందిన సభ్యులు మొత్తం 31 మంది హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. 16, 17వ తేదీల్లో పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ప్రతినిధులు, ఇంజినీరింగ్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులతో కమిటీ సభ్యులు సమావేశమై సంబంధిత అంశాలపై సమీక్షించనున్నట్లు మిగతా 2లో

## ఆధునికత కావాలి..నాగరికత మరువరాదు
### సాంస్కృతిక రాయభారి విశాఖ-నగరంతో నాకెన్నో అనుభూతులు ఉన్నాయి
### ఎంపీ జీవీఎల్ కృషి ఫలితంగా భవిష్యత్ తరానికి సాంస్కృతిక సంపదగా పండుగలు -సినీనటుడు పూడిపెద్ది సాయికుమార్ -అలరించిన జబర్దస్ట్ టీం-ఏయూలో ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

**విశాఖపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్ :** ఆధునికత కావాలి...అదే సమయంలో మన నాగరికతను మరువరాదని సినీనటుడు పూడిపెద్ది సాయికుమార్ అన్నారు. రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహా రావు అధ్యక్షతన టీం4జీవీఎల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా సంక్రాంతి సంబరాలు 2024 లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతిక రాయ భారిగా విశాఖ నగరం నిలుస్తుందన్నారు. నేడు విశాఖలో చేస్తున్న సంక్రాంతి ఉత్సవాలు భవిష్యత్ తరానికి అందించే సాంస్కృతిక సంపదగా పండుగలు నిలుస్తాయన్నారు. తన తండ్రిది విజయనగరం జిల్లా కళ్లేపల్లి అగ్రహారం, తాను శ్రీకాకుళం జిల్లా అల్లుడినేనన్నాని మిగతా 2లో




## టీడీపీ 'దొంగఓట్లు' పై ఆధారాలతో ఫిర్యాదు
### ఎంపీ విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ చేసిన 'ఓటర్ల' అక్రమాలపై రుజువులతో సహా ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి తెలిపారు.టీడీపీ దొంగ ఓట్లను ఎలా నమోదు చేసింది, చంద్రబాబు పాలనలో ఓటర్ల జాబితాను ఏ విధంగా తారుమారు చేశారనే వాటిపై ఆధారాలతో మిగతా 2లో

## పివిటీజీల శత శాతం నమోదే లక్ష్యం
### -మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**పాచిపెంట, జనవరి 13, మేజర్ న్యూస్ :** పిఎం జన్ మాన్ లో పివిటిజిల శత శాతం నమోదు లక్ష్యంగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. పిఎం జన్ మాన్ (ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్) కార్యక్రమం పాచిపెంట మండలంలో పణుకు వలస గ్రామంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ పివిటిజిలు అభివృద్ధికి దూరంగా ఉన్నారని కేంద్ర ప్రభుత్వం పిఎం జన్ మాన్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. మిషన్ మోడ్ లో మహా అభియాన్ కార్యక్రమం చేపడుతూ ప్రతి పివిటిజికి ప్రతి పథకం అందాలని నిర్ణయించిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఉజ్వల యోజన పథకం క్రింద నమోదు కావాలని తద్వారా ఉచితంగా గ్యాస్ కనెక్షన్ లభిస్తుందని అన్నారు. ఏడాదికి 12 సిలిండర్లు 30 శాతం రాయితీ మీద లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. దేశంలో 8 కోట్లు మంది ప్రయోజనం పొందారని ఆయన చెప్పారు. జిల్లాలో గత కొద్ది రోజులలో 10 వేల మందికి మంజూరు చేసామని, 80 వేలు మందికి ఇవ్వాలని లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన వలన ప్రమాద బీమా లభిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పిఎం కిసాన్ కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. ఆయుష్మాన్ భారత్‌బీ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకం, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజనబీ దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ బీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ)బీ పిఎం ఉజ్వల యోజన బీ పిఎం విశ్వకర్మబీ పిఎం కిసాన్ సమాన్ బీ కిసాన్ క్రెడిట్ కార్డ్, బీ పిఎం పోషన్ అభియాన్‌బీ హర్ ఘర్ జల్ - జల్ జీవన్ మిషన్‌బీ జన్ ధన్ యోజనబీ అటల్ పెన్షన్ యోజనబీ పిఎం ప్రణామ్‌బీ నానో ఎరువులు, సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ వంటి గిరిజన ప్రాంతాలకు సంబంధించిన నిర్దిష్ట పథకాలుబీ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ తదితర అంశాలను అమలు చేస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి జన్ జాతి ఆదివాసి గ్రామంలో అవగాహన సదస్సులు పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆయన అన్నారు.రాష్ట్రపతి అవార్డు గ్రహీత, మాజీ జెడ్పీటీసీ మంచాల పారమ్మ మాట్లాడుతూ గిరిజనులకు ఐటిడిఎ ద్వారా గతంలో వలే రాయితీలు అందించాలని, గిరిజన సాంప్రదాయం కనుమరుగు అవుతున్న తరుణంలో గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు చిరస్మరణీయంగా ఉండుటకు మ్యూజియం ఏర్పాటు చేయాలని కోరారు. ఉజ్వల కార్యక్రమం క్రింద గ్యాస్ ఉచితంగా లభిస్తుందని ఆమె తెలిపారు. పంచాయతీ సర్పంచ్ సిహెచ్ సీతారాం కృష్ణ మాట్లాడుతూ 160 పోడు పట్టాలు అందించడం పట్ల అభినందించారు. స్మశాన వాటికలకు రహదారులు ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారికి అనుసంధాన రహదారులు ఏర్పాటు మిగతా 2లో

## జగన్ మళ్లీ సీఎం కావాలి
### వైసీపీ మహిళా నాయకులు ఆకాంక్ష



**విశాఖపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్:** సంక్రాంతి సందర్భంగా రానున్న ఎన్నికల్లో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం అధిరోహించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు ఆకాంక్షించారు. విశాఖ పట్నం ఎండాడ, లా కాలేజ్ రోడ్ లో ఉన్న వైసిపి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు పేడాడ రమణికుమారి ఆధ్వర్యంలో సంక్రాతి సంబరాలు ఘనంగా జరిగాయి. ముందుగా భోగిమంట వేశారు. ఈ సందర్భంగా పేడాడ రమణకుమారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. విద్యా వైద్యం రెండు కళ్ళుగా అమలు చేశారని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలను అభివృద్ధి చేయడంలోను, ముఖ్యంగా దీర్ఘకాలంగా ఉన్న ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమస్యను పరిష్కరించిన ఘనత జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వైసిపి ప్రభుత్వం 2024

## స్టీల్‌ప్లాంట్‌లో అగ్నిప్రమాదం



**విశాఖపట్నం, జనవరి13, మేజర్‌న్యూస్ :** విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో అగ్ని ప్రమాదం సంభవించింది. శనివారం సాయంత్రం 6.00 గంటల ప్రాంతంలో 3 నార్త్ సైడ్ స్లాగ్ పిట్ సమీపంలో చిన్న అగ్ని ప్రమాదం సంభవించింది. సీఐ ఎస్ఎఫ్ ఫైర్ వింగ్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి గానీ, యంత్రాలు మరియు ఉత్పత్తికి గానీ ఎటువంటి నష్టం కలగలేదని యాజమాన్యం ప్రకటించింది. ఉత్పత్తి యధావిధిగా జరుగుతోందని, ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కలుగలేదని యాజమాన్యం వెల్లడించింది.

## ప్రజలంతా ప్రభుత్వానికి అండగా నిలవాలి
### రైతులకు వెంటవెంటనే ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నాం
### జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు
### జెడ్‌పిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**విజయనగరంబ్యూరో జనవరి 13,మేజర్‌న్యూస్:** ప్రజలంతా సిరి సంపదలతో సుభిక్షంగా ఉండాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ప్రపంచంలో ఉన్న తెలుగువారంతా ఈ సంక్రాంతి సుభవేళ సుఖఃసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ, అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మన తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలు కలకాలం నిలుపుకోవాలని కోరారు. రైతులవద్దనున్న ధాన్యాన్నంతటినీ ప్రభుత్వం కొనుగోలు చేస్తూ, వెంటవెంటనే వారికి డబ్బులు చెల్లిస్తోందని, దీనివల్ల రైతులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఉద్యోగుల దీవెనలు, ప్రజలందరి అండదండలూ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డికి ఎల్లప్పుడూ ఉండాలని విజ్ఞప్తి చేశారు. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా పరిషత్ ఆవరణలో సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రాంగణాన్ని అందమైన రంగవల్లులతో అలంకరించి పండుగ శోభను కళ్లముందుంచారు. సంప్రదాయ జానపద కళలు కనువిందు చేశాయి. జెడ్‌పి సిఇఓ కె.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతోపాటు, కర్నూలు జిల్లా జెడ్‌పి ఛైర్మన్ వై.పాపిరెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. బోగిమంటలను వెలిగించారు. తప్పెటగుళ్లు, కోలాటం, గంగిరెద్దులను, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. మన సంప్రదాయ పిండి వంటలను రుచి చూశారు. సిబ్బందిని అభినందించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పులవెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు, జెడ్‌పి సిఇఓ రాజ్‌కుమార్, డిపిఓ శ్రీధర్‌రాజా, శ్రీకాకుళం జెడ్‌పి వైస్ ఛైర్మన్ జగన్‌మోహనరావు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎంఎల్ఎన్ రాజు, మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ కెవి సూర్యనారాయణరాజు, ప్రజాప్రతినిధులు, జెడ్‌పి సిబ్బంది, పాల్గొన్నారు



# పివిటీజీల శత శాతం నమోదే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని కోరారు. గడబలను బోడో గదబలుగా గుర్తించాలని, జీడి పిక్కల పరిశ్రమను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. పారామ్మ కొండకు ఇతర ప్రాంతాల నుండి యాత్రికులు వస్తున్నారని, సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రధాన మంత్రి ఉజ్జ్వల యోజన పథకం లబ్ధిదారులు వాడపల్లి గౌరి, మర్రి దాలమ్మ, గంగమ్మ మాట్లాడుతూ ఉజ్జ్వల యోజన పథకం క్రింద గ్యాస్ అందించడం సంతోషదాయకం అన్నారు. గతంలో కర్రల పొయ్యితో వంట చేసి పొగతో నానా ఇబ్బందులు పడేవారమని అటువంటి బాధల నుండి ఉపశమనం లభించిందని వివరించారు. ఉపాధి హామీ లబ్దిదారు భవాని మాట్లాడుతూ వంద రోజులు పని పూర్తి చేశామని అన్నారు. 150 రోజులు పని దినాలు గిరిజనులకు కల్పించడం ద్వారా లబ్ది పొందుతున్నామని అన్నారు. ఉపాధి హామీలో లభించిన వేతనం డబ్బుతో పిల్లల చదువు, కుటుంబ పోషణకు ఉపయోగ పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వైద్య ఆరోగ్య శాఖ, పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, గిరిజన సహకార సంస్థ, విడివికేలు, ఆధార్ వివిధ శాఖలు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ పిఎం జన్ మాన్, పిఎంఎవై, 4జి మొబైల్, అభిలాష (గ్రంథాలయాలు), జల జీవన్ మిషన్, శిశు మరణాలు నియంత్రణ, ఇన్నోవేటివ్ హబ్ తదితర అంశాలపై చాయా చిత్ర ప్రదర్శన ఏర్పాట చేశారు. పలువురు మహిళలకు పౌష్ఠిక ఆహారం అందించారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖలు అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఉజ్జ్వల యోజన పథకం క్రింద గ్యాస్ కనెక్షన్ మంజూరు పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, ఎంపిపి బడ్నాన ప్రమీల, వైస్ ఎంపిపి ఎం నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి కె శ్రీనివాస రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్ శివ ప్రసాద్, గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ వి మహేంద్ర కుమార్, టిపిఎంయు ఏపిడి వై సత్యం నాయుడు, ఐటిడిఎ ఎపిఓ ఎం మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

-------------------------------------

# జగన్ మళ్లీ సీఎం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో అత్యంత మెజార్టీతో విజయం సాధించి, మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని మహిళలంతా కోరుకుంటున్నామని, అలాగే రాష్ట్ర ప్రజలు కూడా కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు , మాజీ మంత్రి వర్యులు పసుపులేటి బాల రాజు , మాజీ శాసనసభ్యులు ఎస్.ఎ. రెహ్మాన్ , రాష్ట్ర, జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మన్లు పేర్ల విజయ చంద్ర , ఆనంద్ , సుజాత నూక రాజు , అనుష పట్నాయక్ , చొక్కకల వెంకట రావు, సుజాత సత్యనారాయణ , కొండా రాజీవ్ గాంధీ , జిల్లా పార్టీ పర్యవేక్షులు రవి రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు పిలా ఉమా రాణి, కార్పొరేటర్లు కెల్లా సునీత సత్యనారాయణ, బి.పి.ఎన్. కుమార్ , పి.వి సురేష్, రెయ్యి వెంకట రమన , జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జగ్గుపల్లి అప్పల రాజు , పళ్ళ చిన్న తల్లి , ఉమామహేశ్వరరావు, మాసిన లక్ష్మి , జోనల్ ఇన్చార్జులు అల్లంపల్లి రాజ బాబు , తుళ్ళి చంద్ర శేఖర్ , మారుతి ప్రసాద్ , జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు బోని శివ రామ కృష్ణ , అప్పన్న , రాధా , బొండా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర ,జిల్లా వివిధ డైరెక్టర్లు కర్రి లక్ష్మి , శ్రీ దేవి వర్మ , ఎం. రాజేశ్వరి , షబ్బీర్ బేగం, జానికి రామ్ , రాష్ట్ర , జిల్లా, పార్టీ మరియు అనుబంధ కమిటి సభ్యులు మధు సంపాతి , బేవార్ జగదీష్ , రమేష్ , ధన లక్ష్మి , సూరి బాబు, పార్టీ ముఖ్య నాయకులు నడంపల్లి కృష్ణ రాజు , కే రామన్న పాత్రుడు , కాళిదాస్ రెడ్డి , ఉమ్మడి దాస్, సత్యాల సాగారిక, భాను , మల్లీశ్వరి , శిరీష్, వర లక్ష్మి, జుతుడు లక్ష్మి , స్రవతి , రత్నం , జ్యోతి పాల్గొన్నారు

## జీవీఎంసీ ప్రాజెక్టులను సందర్శించిన 2 వ బ్యాచ్ ట్రైనీ ఐ.ఏ.ఎస్ అధికారులు.



విశాఖపట్నం, జనవరి13, మేజర్‌న్యూస్: జివిఎంసి చేపడుతున్న పలు ప్రాజెక్టులను రెండవ బ్యాచ్ కు చెందిన ట్రైని ఐ.ఏ.ఎస్ అధికారులకు వివరించాలని జివిఎంసి కమీషనరు సిఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ప్రాజెక్టు ఆఫీసర్ బంటు సన్యాసినాయుడు, పర్యవేక్షక ఇంజనీర్లు వినయ్ కుమార్, కె.వి.ఎన్ రవి, కృష్ణారావులు సోమవారం విశాఖ నగరానికి విచ్చేసిన 19 మంది 2022 బ్యాచ్ ట్రైనీ ఐ.ఏ.ఎస్ అధికారులకు విశాఖ నగరంలో చేపడుతున్న పలు ప్రాజెక్టులను చూపించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ముఖ్యంగా కాపులుప్పాడ లో జిందాల్ చేపడుతున్న చెత్త నుండి విద్యుత్ తయారు చేయు ప్రాజెక్టును, ఫ్లోటింగ్ సోలార్ వ్యవస్థను, ఎంవిపి లో గల స్పోర్ట్స్ ఎరీనాను ఐ.ఏ.ఎస్ లకు వారు వివరించారు. నగరంలోని వ్యర్థాలను కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు తరలించడం ద్వారా చెత్త నుండి విద్యుత్తు తయారు చేసే ప్రాజెక్టును వివరించారు. తద్వారా నగరం లో కాలుష్యం తగ్గించడమే కాకుండా నగర అవసరాలకు విద్యుత్ ను వినియోగించవచ్చుననే ప్రక్రియను తెలిపారు. ముడసర్లోవ లో గల ఫ్లోటింగ్ సోలార్ వ్యవస్థ ద్వారా 40 శాతం విద్యుత్ జీవీఎంసీ ఆదా చేయగలుగుతుందని వారికి తెలిపారు. నగర ప్రజల సౌకర్యార్థమై, అత్యంత ఆధునికమైన క్రీడా సదుపాయాలతో నిర్మించిన స్పోర్ట్స్ ఎరీనాను వారికి చూపించి అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో జిందాల్ కంపెనీ ప్రతినిధులు, ఫ్లోటింగ్ సోలార్ వ్యవస్థ నిర్వాహకులు, జివిఎంసి కార్య నిర్వాహక ఇంజనీరు దిలీప్, ఏపీ టూరిజం ఎస్కార్ట్ వైయస్ రావు, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు భోగి ,సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు .

**- నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి**

**-జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ**





విశాఖపట్నం, జనవరి 13:- నగర ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా వారిరువురూ నగర ప్రజలు భోగి ,సంక్రాంతి, కనుమ పండుగలు సాంప్రదాయ ప్రకారం అందరూ ఎంతో సంతోషంగా ఆనందంగా జరుపుకోవాలని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే భోగి పండుగ రోజున రోడ్లపై భోగి మంటలు వెయ్యరాదని, బహిరంగ ప్రదేశాలు, ఖాళీ స్థలాలు, మైదానం ప్రాంతాలలో భోగి మంటలు వేసుకోవాలని వారు సూచించారు. రోడ్లపై భోగి మంటలు వేయడం వలన తారు కరిగి రోడ్లు పాడవడమే కాకుండా గుంతలు ఏర్పడతాయని, అలాగే భోగి మంటలలో పాత టైర్లు, కాలుష్యాన్ని విరజిమ్మే లాంటి పర్యావరణానికి విఘాతం కలిగించే హానికరమైన వస్తువులు వినియోగించరాదని నగర ప్రజలకు మేయరు , కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# నాన్ లోకల్ అయినా ఎమ్మెల్యే రెడ్డి శాంతికీ టిక్కట్ ఇస్తే ఓడిస్తాం

## 5మండలాల వైఎస్సార్సీపీ నాయకలు, కార్యకర్త ల తీర్మానం.



-పాతపట్నం మేజర్ న్యూస్: జనవరి 13:పాతపట్నం నియోజకవర్గం లో స్థానిక అభ్యర్థిని రంగలోకి దింపాలనీ, ప్రజాభిప్రయానికి ప్రాధాన్యత ఇవ్వాలనీ, నియోజక వర్గంలో వైఎస్ఆర్సీపీ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించాలని, మళ్లీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రికావాలనీ వైఎస్సార్సీపీ పార్టీ సీనియర్ నేతలు తీర్మానించారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి కీ ఈసారి మళ్ళీ బరిలోకి నిలిపితే అపజయం తప్పదని హెచ్చరించిన వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు స్థానిక అభ్యర్థిగా ఏకాభిప్రాయం మేరకు అధిష్ఠానం ప్రకటిస్తే కచ్చితంగా విజయం సాధిస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు. పాతపట్నం నియోజకవర్గం కేంద్రములో 5మండలాల వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు సర్పంచ్లు,ఎంపీటీసీలు, పార్టీ ప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు 300మంది పైగా కలిసి సమావేశమై ఏకాభిప్రాయ తీర్మానానికి ఆమోదం తెలిపారు.గడిచిన కొన్ని దశాబ్దాలుగా స్థానికేతర నాయకుల వల్ల అభివృద్ధి కుంటపడిందన్న అభిప్రాయం మేరకు స్థానికేతర ఎమ్మెల్యేల పై పూర్తి స్తాయి వ్యతిరేకత ఉందని స్పష్టం చేశారు.వైఎస్సార్సీపీ పార్టీ శ్రీకాకుళం జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు అధ్వర్యంలో పాతపట్నం లో సమావేశమైన వైఎస్ఆర్సీపీ నేతలు, కార్యకర్తలు ఏకాభిప్రాయ తీర్మానాన్ని అధిష్టానానికి పంపించనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశం లో పాతపట్నం, మెలియపుట్టీ, హిరమండలం, లక్ష్మి నర్సు పేట, కొత్తూరు మండలాలకీ సంబందించిన పలువురు సీనియర్ నాయకులు, సర్పంచ్ ఎంపీటీసీ ల ప్రతినిధులు అందరూ కలిసి ఎమ్మెల్యే రెడ్డి శాంతినీ వ్యతిరేకించి అసమ్మతి వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయానికి వ్యతరేకంగా ఎమ్మెల్యే రెడ్డినీ మళ్ళీ బరిలో దింపితే పాతపట్నం నియోజకవర్గం తెలుగదేశం పార్టీ కైవసం చేసుకునే అవకాశం ఉందన్న ఆవేదన మేరకు వీరంతా చర్చించి రాబోయే ఎన్నికల్లో స్థానిక అభ్యర్ధిని బరిలోకీ దింపాలని సూచించారు.దాదాపు 35గ్రామాల్లో ప్రజలు వ్యతిరేకించిన రెడ్డి శాంతి మళ్లీ టిక్కెట్ కేటాయించినట్లయితే పరాభవం తప్పదని ఆవేదన వ్యక్తం చేసిన సీనియర్లు స్థానిక అభ్యర్ధిగా రిపోర్టులు, సర్వేలు ఆధారంగా పాతపట్నం సీటు కేటాయించినట్లయితే ముచ్చటగా మూడోసారి సైతం వైఎస్ఆర్సిపి పార్టీ పాతపట్నంలో విజయం సాధించి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి కానుకగా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా వైఎస్ఆర్సిపి కోశాధికారి లోతుగడ్డ తులసి వరప్రసాదరావు గారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారు మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని దానికోసం పార్టీ అభివృద్ధి కోసం సమంత కష్టపడి పనిచేస్తామని పాతపట్నం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానిక నాయకులకి అవకాశం కల్పించాలని అధిష్టానాన్ని ఈ సమావేశం ద్వారా కోరారు. అలాగే హెర్ మండలం ఎంపీపీ ప్రతినిధి మండల ప్రత్యేక ఆహ్వానితులు తూలుగు తిరుపతిరావు మాస్టారు మాట్లాడుతూ స్థానికేతర నాయకులు వల్ల వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఎంతో నష్టపోతున్నారని,పాతపట్నం నియోజకవర్గం వెనకబడిందని ఈసారి కచ్చితంగా స్థానికులకే ఎమ్మెల్యే అభ్యర్థిగా నిర్ణయించిన యెడల తామంత కష్టపడి పనిచేసి గెలిపిస్తామని తెలిపారు. అలాగే పాతపట్నం జడ్పిటిసి లింగాల ఉషారాణి గారు మాట్లాడుతూ ఈసారి కచ్చితంగా పాతపట్నం స్థానిక అభ్యర్థికి ఎమ్మెల్యే అభ్యర్థిగా అది ఇష్టం టిక్కెట్ ఇవ్వాలని కోరారు. అది ఇష్టం ఎప్పటికీ పలుమార్లు సర్వేలు చేయించారని సర్వే ప్రకారం లోకల్ వాళ్ళకి ఇస్తే ఖచ్చితంగా ఈసారి స్థానికులకి గెలిపించి తీరుతామని పాతపట్నం జడ్పిటిసి లింగాల ఉషారాణి తెలిపారు. మెలియపుట్టి మాజీ ఎంపిపి బమ్మిడి జగన్నాథం మాట్లాడుతూ స్థానికులకే ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే భారీ మెజారిటీ గెలిపించి తీరుతామని స్థానికేతర నాయకులైతే పార్టీకి ఓటమి తప్పదని ఆయన అన్నారు.వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ స్థానికేతర నాయకులకి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిర్ణయిస్తే తామంతా సహకరించలేమని పత్రిక ముఖంగా తెలిపారు.కార్యక్రమంలో భారీ సంఖ్యలో వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు

# పబ్లిక్ కుళాయిలను ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



**విజయనగరంబ్యూరో జనవరి 13,మేజర్‌న్యూస్** :నగరంలోని 30, 31 డివిజన్లకు సంబంధించి పద్మావతి నగర్ సమీపంలోని వసంత విహార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పబ్లిక్ కుళాయిలను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభించారు. ఈరోజు వసంతవిహార్ చేరుకున్న ఆయనకు ఎన్నో ఏళ్ల నాటి కలను సాకారం చేశారన్న కృతజ్ఞతతో అపార్ట్మెంట్ వాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఉచిత రుతిన సత్కరించారు. పూలమాలలు, పుష్పగుచ్చాలతో అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ వసంత విహార్ ఏర్పాటై దాదాపు 15 ఏళు కావస్తున్నా, ఈ ప్రాంతంలో కనీస అవసరాలకు గుర్తించడం గాని, పరిష్కార మార్గం చూపడం గాని జరగలేదన్నారు. తాను శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత స్థానిక ప్రజల వినతిని పరిష్కరించే దిశగా ఈరోజు కుళాయిలను ఏర్పాటు చేసి ప్రారంభించామని అన్నారు. కొత్త ధర్మపురిలో వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని చేపట్టి అక్కడ నుంచి ప్రత్యేక పై పైపులైన్లు ద్వారా కుళాయిలు ఏర్పాటు చేశామన్నారు. నగరాన్ని ఎంతో సుందరంగా తీర్చిదిద్దామని ఇదంతా ప్రజల సహకారం,అధికారుల కృషి ఫలితమేనని అన్నారు. మరోసారి శాసనసభ్యునిగా ఎన్నికైనట్లయితే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి కోలగట్ల కృష్ణారావు, మారం బాల బ్రహ్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్లు ఎన్ని లక్ష్మణరావు, పతివాడ గణపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతీ సాంప్రయదాయాలకు ప్రతిబింబాలు రంగోలీ పోటీలు



**విజయనగరం టౌన్, జనవరి 13,మేజర్‌న్యూస్:** సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలు రంగోలీ పోటీలు. ఇలపై రంగుల హరివిల్లులు రంగోలీ పోటీలు. శనివారం ఉదయం ఆనందగజపతి ఆడిటోరియం లో వాజీ ఛానల్ నిర్వహించిన రంగోలి పోటీలు మంత్రముగ్ధులను చేశాయి. రమణుల మునివేలి కొసలు తగిలిన ముగ్గు పొడులు మట్టిపైపడి మనోహర చిత్రాలుగా రూపుదిద్దుకున్నాయి. సృజనాత్మకతకు అద్దం పట్టాయి. పల్లె అందాలు, సంక్రాంతి సొగసులు ప్రస్ఫుటమయ్యాయి . ఈరోజు ఆనంద గజపతి ఆడిటోరియం లో వాజీ ఛానల్ నిర్వహించిన రంగోలి పోటీలకు అతిథిగా విచ్చేసిన ప్రముఖ టీవీ, సినీ నటి పూజామూర్తి(గుండమ్మ కథ ఫేమ్) సందడి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముగ్గు వేయడం మన సంప్రదాయంలో ఒక భాగం అని, మగువల చేతుల్లోంచి అలవోకగా నేలపైకి జాలువారి, చూపరులను కట్టిపడేసే అద్భుతమైన, అందమైన ఒక నైపుణ్యం ముగ్గు అని అన్నారు. ముగ్గులు మగువల ప్రతిభకు తార్కాణాలని, ముగ్గులు మన సంస్కృతిలో పెనవేసుకుపోయాయని అన్నారు . వాజీ రంగోలీ పోటీల వద్ద ఇక్కడ వాతావరణం చూస్తే సంక్రాంతి పండుగ ముందే వచ్చేసిందని పేర్కొన్నారు .ఒక్కో ముగ్గు ముగ్ధమనోహరంగా రూపుదిద్దుకుంది అని రంగురంగులను రంగరించుకుని సరికొత్త కళను ఆవిష్కరించాయి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. వాజీ చానల్ మేనేజింగ్ డైరక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 28 ఏళ్లుగా భారతీయ సనాతన సాంప్రదాయాలు, సంస్క ృతి పరిరక్షణలో భాగంగా మహిళలను ప్రోత్సహించేందుకు రంగోలీ పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు

# పలు చోట రహదారి మరమ్మతులకు చర్యలు

## ఆర్ అండ్ బి జెఈపెద్దింటి ప్రమీలవెల్లడి

## పలుచోట్లగోతులుపూడ్చివేత



గరుగుబిల్లి,జనవరి13,మేజర్ న్యూస్: పార్వతీపురం-శ్రీకాకు ళం ప్రధాన రహదారి పరిధిలోని పలుచోట్ల మరమ్మతులకు గురైన రహదారిని తాత్కాలిక మరమ్మతులు చేపట్టేందుకు ఆర్ అండ్ బి అధికారులు చర్యలు చేపట్టారు. ఉల్లిభద్ర సమీపంలోని తోటపల్లి కుడి ప్రధాన కాలువ వద్ద,అదే విధముగా కొంకడవరం రహదారి జంక్షన్ నుంచి అడ్డాపుశీల వరకు పలుచోట్ల రహదారి గోతులు మయంగా తయారవడంతో వాహన చోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. మరమ్మతు లకు గురైన రహదారిని మెరుగుపరిచేందుకు దృష్టి సారించిన సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు చేపట్టారు.పలుచోట్ల మరమ్మతులకు గురైన రహదారిని మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని మండల ఆర్ అండ్ బి జేఈ పెద్దింటి ప్రమీల తెలిపారు. పలుచోట్ల మరమ్మ తులకు గురైన రహదారిని పూర్తిస్థాయిలో మెరుగుపరిచేం దుకు నిధులు మంజూరు నిమిత్తం ఇప్పటికే ఉన్నతాధి కారులకు ప్రతిపాదనలు పంపిం చడం జరిగిందన్నారు. ప్రభు త్వంనుండి నిధులు మంజూరైన తక్షణమే పలుచోట్ల మరమ్మత్తులకు గురైనరహదా రిని పూర్తిస్థాయిలో మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని జె ఈ ప్రమీల పేర్కొన్నారు.

# భోగి మంటల్లో వేసిన టీడీపీ నేతలు

(మొదటి పేజీ తరువాయి)

ఆలేఖలో వున్నాయి అని చెప్పారు ఉమ్మడి జిల్లాలో ఏఒక్క స్థానం కూడా వైసిపి గెలిచే అవకాశం లేదని సర్వేలు వస్తున్నాయని అన్నారు. తెలుగుదేశం పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలతో అధికారంలోకి రావాలని జగన్ చూస్తున్నారని, ఉపాధ్యాయులు ఎన్నికల విధుల్లోకి రాబోతున్నారని, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగుతాయని ప్రజల్లో విశ్వాసం నెలకొంటోందన్నారు. ప్రజాదరణ వున్నపుడు పరదాల అవసరం జగన్ కు ఏమి వచ్చింది అని ఎద్దేవా చేశారు. శాసనసభ సభ్యుల స్థానాలను మారుస్తున్నారు మార్చాల్సింది ఎమ్మెల్యేలను కాదు జగన్ నే మార్చాలి అని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కొత్త ప్రభుత్వాన్ని చూస్తామని అన్నారు ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తర్వాత ఈ రాష్ట్ర ప్రజలు ఆనందంగా పండగ చేసుకుంటారని అన్నారు సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి ఎర్నాగుల జగదీష్, జిల్లా ఉపాధ్యక్షుడు బోయి వెంకటరమణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సతివాడ శంకర రావు పాల్గొన్నారు

## కుటుంబ సమేతంగా సంక్రాంతి జరుపుకోండి..!

(మొదటి పేజీ తరువాయి)

చెయ్యడం జరుగుతుందన్నారు. గతంలో కోడిపందాలు, పేకాట, బల్లాటలు నిర్వహించిన ప్రదేశాలపై, నిర్వాహకులపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా జిల్లాలో కోడిపందాలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా మరియు అశ్లీల నృత్యాలు ప్రదర్శించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదం అనే వ్యసనానికి బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. జూదంలో కోల్పోయిన డబ్బులను సంపాదించడానికి నేరాలకు పాల్పడటానికి వెనుకాడట్లేదన్నారు. శాంతిభద్రతలను అదుపులో ఉంచుట కొరకు అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించబోమన్నారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులందరితో కలిసి సంతోషంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామని, నగరంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత పోలీసు స్టేషనుకు లేదా కమిషనర్ వాట్సాప్ నంబర్ కు 9493336633, పోలీసు హెల్ప్ లైన్ 112 కు తెలియజేయవలసినదిగా , సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. నగరంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, దీని వలన ప్రజలకు మెరుగైన సేవలను అందించగలుగుతామని కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు.

## టీడీపీ 'దొంగఓట్లు' పై ఆధారాలతో ఫిర్యాదు

(మొదటి పేజీ తరువాయి)

భారత ఎన్నికల కమిషన్ కి పిర్యాదు చేసినట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. ఈ మేరకు పిర్యాదుపై స్పందించిన భారత ఎన్నికల కమిషన్ విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపిందని అన్నారు.విశాఖ లైట్ మెట్రో కారిడార్ల నిర్మాణానికి ఉత్తర్వులు జారీప్రపంచ శ్రేణి నగరాలతో పోటీపడుతున్న విశాఖ అభివృద్ధి లో మరో మైలురాయి చేరుకోనుందని, విశాఖ లైట్ మెట్రో కారిడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని విజయసాయిరెడ్డి తెలిపారు.పీపీపీ పద్ధతిలో నాలుగు కారిడార్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్దం చేసినట్లు తెలిపారు. ఈ మేరకు 54 స్టేషన్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.రూ.14 వేల కోట్లు వ్యయంతో 76 కి.మీ..మేర నిర్మించనున్నట్లు తెలిపారు.క్లీన్ సిటీల్లో విశాఖకు నాలుగో స్థానం కేంద్రం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో క్లీన్ సీటీ విభాగంలో విశాఖ నగరానికి నాలుగో స్థానం దక్కించుకుందని, అలాగే విజయవాడకు ఆరు, తిరుపతికి ఎనిమిదో స్థానం దక్కడం రాష్ట్రానికే గర్వకారణమని అన్నారు.ఫాస్ట్ మూవింగ్ సిటీ విభాగంలో గుంటూరుకు రెండో ర్యాంక్ దక్కిందని చెప్పారు. క్లీన్ సిటీ ఇన్ ద ఏపీ కేటగిరీలో పులివెందుల మున్సిపాలిటీ కి అవార్డు లభించిందని అన్నారు. 5 స్టార్ రేటింగ్స్ లో ఏపీ దక్షిణాదిలో నంబర్ వన్ గా నిలిచిందని విజయసాయిరెడ్డి తెలిపారు.

# అంబేడ్కర్ స్మృతివనం అపూర్వం

(మొదటి పేజీ తరువాయి)

అంబేద్కర్ స్మృతివనాన్ని తీర్చిదిద్దారని, విజయవాడకే సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచే అంబేద్కర్ విగ్రహ ప్రారంభ మహోత్సవానికి రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది హాజరవుతున్నారని తెలిపారు. జిల్లా నుంచి హాజరయ్యేందుకు ప్రతినిధులు బృందానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని అన్నారు. విలేకరుల సమావేశంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు పొన్నాడ రుషి, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు, సుడా చైర్పర్సన్ కోరాడ ఆశాలతా గుప్తా, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, పార్టీ నేతలు శిమ్మ రాజశేఖర్, ఎన్ని ధనుంజయరావు, రాజాపు అప్పన్న, కోరాడ చంద్రభూషణ్ గుప్తా, రౌతు శంకర్రావు, తంగుడు జోగారావు, బార్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

# 15న విశాఖకు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ రాక

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. సంబంధిత ఏర్పాట్లు చేయవలసిందిగా ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ ఈ మేరకు ప్రత్యేక ఉత్తర్వులు

## ఆధునికత కావాలి..నాగరికత మరువరాదు

(మొదటి పేజీ తరువాయి)

చెబుతూ తనకు ఉత్తరాంధ్రతో ఎంతో అనుబంధం ఉందన్నారు. మన నాగరికతను, ఉత్తరాంధ్ర సంప్రదాయాలు, కళలను నేటి తరానికి పరిచయం చేస్తూ, విశాఖలో పండుగ వాతావరణాన్ని ఏర్పాటు చేసిన విధానం అభినందించారు. మన సంస్కృతి, సందప్రయాలు, కళలను భవిష్యత్ తరానికి అందించే బాధ్యతను టీ4జీవీఎల్ సమర్ధవంతంగా నిర్వహిస్తోందన్నారు. నాలుగు రోజులు నిర్వహిస్తున్న ఈ బృహత్ కార్యక్రమంలో నేను కూడా పాల్గొనడం ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. తాను నటించిన తొలి చిత్రం ఛాలెంజ్ విశాఖలో చిత్రీకరించారని, చిరంజీవితో కలిసి తాను ఈ చిత్రంలో నటించిన సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. అదే విధంగా ఈ చిత్రం వందరోజుల వేడుక విశాఖలో జరగం, తాను మెదటి షీల్డ్‌ని ఇక్కడే తీసుకున్న సందర్భాలను వివరించారు. ఈ సాయంత్రం వేళ కళాకారుల ప్రదర్శనలు, మిమిక్రీ, సంగీత విభావరి, శాస్త్రీయ నృత్యాలు ఎంతో ప్రత్యేకమన్నారు. వీటిని వీక్షించి కుటుంబంతో ఆనందంగా గడపాలన్నారు.భారతీయులుగా గర్వించాలన్నారు. తల్లిదండ్రులను, గురువుని, మాతృదేశాన్ని ఎప్పుడూ మరువద్దన్నారు. దేశం గర్వించే సమయంగా ఇది నిలుస్తుందన్నారు.

**పట్టణానికి పండగొచ్చింది....**

సాధారణంగా పల్లెల్లోనే పండుగ సందడి కనిపిస్తుంది. దీనిని భిన్నంగా నేడు విశాఖలో పండగ వాతావరణం వెల్లివిరిసింది. మహా సంక్రాంతి సంబరాలు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డప్పు వాయిద్యాలు, తోటపెద్దులు, గంగిరెద్దులు, థింసా నృత్యాలు, కోలాటం, కర్రసాము, సంగీత విభావరి నగర వాసులను పండుగ వాతావరణంలో అలరించాయి. అదే విధంగా వేదికపై ప్రదర్శించిన శ్రీ రామాయణ నృత్యరూపకం ఆహూతులను రామకథను కళ్లముందు ఆవిష్కరించాయి. రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహ రావు మాట్లాడుతూ విశాఖ ప్రజలు తమ కుటుంబంతో కలసి పండుగను జరుపుకునే కార్యక్రమంగా దీనిని నిర్వహిస్తున్నామన్నారు. ఘంటశాల పాట, గోగూర పచ్చడి తెలుగు వారికి ఎంత ఇష్టమో అదే స్థాయిలో సాయికుమార్ డైలాగులు తెలుగు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలచిపోతాయన్నారు. ఆదివారం ఉదయం 4 గంటల నుంచి ఇదే ప్రాంగణంలో భోగి మంటలు, మద్యాహ్నం 3 గంటల నుంచి చిన్నారులకు బోగిపళ్లు పోసే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా జబర్దస్త్ బుల్లెట్ భాస్కర్ టీం చేసిన స్కిట్ కడుపుబ్బ నవ్వించింది.

# సమగ్రాభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాం

**- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**

**- దేవరాపల్లిలో ముగిసిన గడపగడపకు కార్యక్రమం**

**- వేచలంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం**





దేవరాపల్లి, జనవరి 13 (మేజర్ న్యూస్ ) : పట్టణాలకు దీటుగా గ్రామాలలో సమగ్రాభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండల కేంద్రం దేవరాపల్లిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారంతో నాలుగో రోజుకు ముగిసింది. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం వేచలంలో మంత్రి బూడి పర్యటించారు. భారత రత్న బి.ఆర్.అంబేద్కర్ , దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేవరాపల్లి గ్రామంలో రూ.20 లక్షల రూపాయల ఉపాధి నిధులతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును, సంతతోట నుంచి రెల్లిపేట ఎస్సీ కాలనీ వరకు రూ.13.30 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్డు నిర్మాణం చేశామన్నారు. దేవరాపల్లి - చిననందిపల్లి తారురోడ్డు నుంచి చేనుల పాలెం గ్రామం వరకు రూ.1.21 కోట్ల రూపాయిల నిధులతో నిర్మించిన రోడ్డు ఏర్పాటు చేశామన్నారు. దేవరాపల్లి - తెనుగుపుడి ఆర్ అండ్ బి రోడ్డు నుంచి కొల్లివారికల్లాల వరకు రూ.14.00 లక్షల రూపాయిల నిధులతో సీ.సీ రోడ్డును,అలాగే వేచలం గ్రామంలో రూ.43.60 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని , రూ.23.94 లక్షల రూపాయలతో వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, సర్పంచులు సబ్బవరపు పెంటమ్మ, నాగిరెడ్డి శటారి నాయుడు,ఎంపిటిసి మొల్లి కృష్ణమూర్తి,వరదపురెడ్డి సింహాచలం నాయుడు,వరదపురెడ్డి లలితా నాయుడు, మండల, గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 33వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె



**గరుగుబిల్లి,జనవరి13,మేజర్న్యూస్:** అంగన్వాడిలసమ్మె 33 వ రోజుకు చేరుకున్న నేపథ్యం లో శనివారం మండల కేంద్రం లోని సమ్మె శిబిరం వద్ద అంగన్వాడీలు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సిఐ టియూ జిల్లా కార్యదర్శిబివిరమణ మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణితో కక్ష సాధింపు విధానాలు అవ లంబిస్తున్నదని విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి విధానాలు మంచివి కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన మొండి వైఖరి విడనాడి అంగన్వాడిల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని లేని యెడల ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అంగన్వాడీలు ఇదే పట్టుదలతో భవిష్యత్తు ఉద్యమాలను కొనసాగిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్ట్ యూనియన్ నాయ కులు సిహెచ్ గౌరమ్మ,ఎం సావిత్రి, కృష్ణవేణి ,స్వాతి పద్మావతి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## దలాయివలస నుంచి కాలినడకన తోటపల్లి వెళ్లిన భక్తులు

**శ్రీరామ భజన సేవామండలి ఆధ్వర్యంలో వెళ్ళినభక్తులు**

**గులిపల్లి శ్రీనివాసనాయుడు నారాయణమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం**



**గరుగుబిల్లి,జనవరి13,మేజర్న్యూస్:** అయోధ్యలో రామా లయ ప్రతిష్ట మహోత్సవము ఈనెల 22వ తేదీన ఘనంగా జరగాలని సంకల్పంతో మండ ల పరిధిలోని దళాయివలస గ్రామానికి చెందిన శ్రీరామభజన సేవామండలి ఆధ్వర్యంలో కాలినడకన భజనలు చేస్తూ తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామిని శనివారం దర్శించుకున్నారు. ఈమేరకు దలాయివలస గ్రామంలోని రామమందిరం నుండి తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంవరకు కాలి నడకన భజనలు చేసుకుంటూ పెద్దఎత్తున భక్తులు పాల్గొని శ్రీవెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామభజనసేవా మండలి అధ్యక్షులు గులిపల్లి చినతిరు పతిరావు,సూర్యకుమారి దంప తులు ఆధ్వర్యంలో ఈకార్యక్ర మం జరిగింది. ఈకార్యక్రమ మును గులిపల్లి శ్రీనివాస నాయుడు,నారాయణమ్మ (సర్పంచ్) దంపతులు ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో బడే తిర్నాదరావు,సుధారాణి, సీర నారాయణరావు,తదిత రులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాకు రాక

**విజయనగరంబ్యూం,జనవరి 13,మేజర్న్యూస్:** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ శనివారం సాయంత్రం జిల్లాకు చేరుకుంటున్నారు. మంత్రి హైదరాబాద్ నుంచి నగరానికి చేరుకొని 14 నుంచి 16వ తేదీ వరకు నగరంలోని తన నివాసంలో వుంటారు.

## సుఖ:సంతోషాలు వెల్లివిరియాలి

**రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ**

**విజయనగరంబ్యూరో, జనవరి 13, మేజర్న్యూస్:** సంక్రాంతి పండుగ శుభ వేళ రాష్ట్రంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని విద్యాశాఖామంత్రి బొత్స సత్య నారాయణ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు ఆయన సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి లోగిళ్ళు భోగ భాగ్యాలు, అష్ట ఐశ్వాలతో నిండి, ప్రతీ ఒక్కరూ సంతోషంగా ఉండాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సమర్థవంతమైన పరిపాలన వల్ల ప్రజలంతా ఎంతో ఆనందంగా ఉన్నారని అన్నారు. సంక్రాంతి రైతుల పండుగ అని, పంటలు బాగా పండి రాష్ట్రం సుభిక్షంగా ఉందని, రైతాంగం కూడా ఎంతో సంతోషంగా ఉందని బొత్స పేర్కొన్నారు.

## అంట్లమ్మ పాలెంలో బెల్లం పులుపు ధ్వంసం



రావికమతం జనవరి 13 మేజర్ న్యూస్: మండలంలో గంపవాని పాలెం పంచాయతీ అంట్లమ్మ పాలెంలో కొత్తకోట పోలీసులు 1000 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేశారు. నాటు సారా నిర్మూలన లో భాగంగా స్టేషన్ పరిధిలో తమ సిబ్బంది నిత్యం గాలింపు చర్యలు చేపడుతున్నామనీ కొత్తకోట ఎస్సై లక్ష్మణరావు తెలిపారు దీనిలో భాగంగా అంట్లమ్మపాలెంలో నాటు సారా తయారు చేస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు తన సిబ్బందితోపాటు శనివారం గ్రామ శివారులో గాలింపు చర్యలు చేపట్టమన్నారు ఈ సందర్భంగా వెయ్యి లీటర్ల బెల్లం పిలుపును మాత్రమే కనుగొన్నామని దీనికి సంబంధించిన యజమానులు సంఘటన స్థలంలో లేకపోవడంతో బెల్లం పులుపును ధ్వంసం చేశామని తెలిపారు. సంక్రాంతి సందర్భంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనడం నిషేధించిన కోడిపందాలు గుల్ల ఆటలు పేకాట తదితర జూదాలు నిర్వహించిన పక్షంలో నిర్వాహకులతో పాటు పాల్గొన్న వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# రైతులు కళ వైయస్సార్ జలకళ

**- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ**

**- వైయస్సార్ జలకళ 40 మోటర్లు పంపిణీ**

**- వైయస్సార్ కళలు నెరవేరుస్తున్న సీఎం జగన్**



బుచ్చయ్యపేట, జనవరి 13, మేజర్ న్యూస్: మండలంలో మండలంలో వైయస్సార్ జలకళ 40 మంది లబ్ధిదారులకు ఒక్కొక్క రైతుకు రెండు లక్షల విలువ చేసే మోటర్లు పంపిణీ చేశారు. ఈ మోటార్లను మ బుచ్చయ్యపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేతుల మీదగా వైయస్సార్ జలకళ లబ్ధిదారుల రైతులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బుచ్చయ్యపేట మండలంలో మొదటి విడతలో 40 మంది రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తెలిపారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఘనత ఒకే ఒక్క ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దక్కిందని అన్నారు. ఒక రైతు లేకే కాదు అన్ని వర్గాల వారికి సహాయ సహకారాలు అందించిన ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెసు ప్రభుత్వం అని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తెలిపారు. రైతే రారాజు అనే నినాదంతో ముందుకు సాగుతున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్యపేట మండలంలో పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల నుంచి ఐఏఎస్, ఐపిఎస్‌లు రావాలి

**అండగా బైరా ఫౌండేషన్ ఉంటుంది**

**- ప్రముఖ సంఘ సేవకులు, బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి**



**అనకాపల్లి రూరల్, జనవరి 13, మేజర్ న్యూస్:** మత్స్యకారుల కుటుంబాల నుంచి ఐఏఎస్, ఐపిఎస్ లు రావాలని, అందుకు అండగా బైరా ఫౌండేషన్ ఉంటుందని ప్రముఖ సంఘ సేవకులు, బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి బైరా అన్నారు. శనివారం ఆయన నేటి దిన పత్రిక సూర్యతో మాట్లాడుతూ గతంలో నేను పూడిమడకలో ఒక సమావేశం నిర్వహించినప్పుడు అక్కడికి వందలాది మత్స్యకార కుటుంబ సభ్యులు వచ్చి నన్ను కలిసి వారి సమస్యలు, ఆర్థిక ఇబ్బందులను తెలియజేసారని అన్నారు. అప్పుడు నాకు అనిపించిందని, మత్స్యకారులు కేవలం చేపలు పట్టేందుకే ఉండిపోకూడదని, వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకావాలన్నారు. ముత్యాల రాజు ఐఏఎస్ వలె మత్స్యకార కుటుంబాల నుంచి ఒక ఐఏఎస్, ఐపీఎస్, ఎంటర్ ప్రిన్యూర్, సాఫ్టువేర్ ఇంజనీర్ అవ్వాలి అని, అమెరికా వెళ్ళాలి అని అన్నారు. అందుకు అవసరమైన గైడెన్స్ ను మేము అందజేస్తామని, మీకు అండగా బైరా ఫౌండేషన్ ఉంటుందని, సమాజములో అందరం కలిసి మెలసి జీవించాలని, వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని మెరుగైన జీవన్ విధానాలను అలవర్చుకోవాలని అన్నారు.

# బోగిమంటలో సజ్జల బోమ్మ వేసి దగ్ధం చేసిన అంగన్వాడీలు



**దేవరాపల్లి, జనవరి 13, మేజర్న్యూస్ :** అంగన్‌వాడీలు సమ్మె ను మరింత ఉధృతం చేశారు. శుక్రవారం వారు ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలమవ్వడంతో మరింత ఆగ్రహంతో బోగిమంటలు వేసి సజ్జల రామాక్రిష్ణరెడ్డి బొమ్మను బోగీమంటలో వేసి దగ్ధం చేశారు. అనంతరం ప్రాజెక్టు కార్యదర్శి జి.వరలక్ష్మి, పద్మ, సన్యాసమ్మ, గౌరి, అమ్మాజి గాయిత్రి తదితరులు మాట్లాడారు. ప్రభుత్వం చర్చలకు పిలిచి అంగన్వాడీలు వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయని పది డిమాండ్లు పరిష్కారం చేశామని, జీతాలు పెంచలేమని అంగన్వాడీలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని సజ్జల రామాక్రిష్ణ దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. రెండవ ప్రక్క చర్చలకు పిలుస్తు ఎస్మా చట్టాన్ని ప్రయోగించి, షోకాజ్ నోటీసులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా అప్రజాస్వామికమని పేర్కొన్నారు. వెంటనే ఎస్మా జీవోను ఉపసంహరించు కోవాలని లేదంటే మరింతగా సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యాక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న, బి.టి దోర మద్దతు ఇచ్చారు.

# సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన మంత్రి అమర్‌నాథ్



అనకాపల్లి రూరల్, జనవరి 13, మేజర్ న్యూస్: అనకాపల్లిను అందాలపల్లిగా చేస్తామని ఇచ్చిన హామీకి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వాస్తవ రూపం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక 84 వ వార్డు సుంకరమెట్ట జంక్షన్ నుంచి నేషనల్ హైవే వరకు సుమారు 85 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ను మంత్రి అమర్నాథ్ శనివారం ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా కేంద్రమైన తర్వాత మంత్రి అమర్నాథ్ నేతృత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, జిల్లా కేంద్రమైన అనకాపల్లి ముఖద్వారాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో సుంకరమెట్ట రోడ్డును డబుల్ రోడ్డుగా మలచి, డివైడర్ పై అందమైన మొక్కలను అమర్చారన్నారు. దీనికి సెంట్రల్ లైటింగ్ తోడవడంతో ఈ రోడ్డు మొత్తం సుందరంగా కనిపిస్తోంది. ఈ రోడ్డు అభివృద్ధి పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి సత్యవతి, అనకాపల్లి సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకి రామ రాజు, కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులు ఖాతాల్లోకి రూ.12.80 కోట్లు

**- పెండింగ్ లో ఉన్న కార్మికుల వేతనాలు వారి ఖాతాల్లో జమ**

**- నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ**

బుచ్చయ్యపేట, జనవరి 13, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పట్టుదలతో సీఎం జగన్మోహన్ రెడ్డి సహాయ సహకారాలతో రైతులకు మరియు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు పెండింగ్లో ఉన్న బకాయిలను అధికారులతో మాట్లాడి 12 కోట్ల 80 లక్షల రూపాయలు విడుదల చేయించడం జరిగింది. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పటికి మన షుగర్ ఫ్యాక్టరీ దాదాపుగా 170 కోట్ల అప్పుల్లో కూరుకుపోయి ఉంది. రాష్ట్రంలో ఎన్నో షుగర్ ఫ్యాక్టరీలు మూత పడినప్పటికీ రైతు కుటుంబంలో పుట్టిన రైతు బిడ్డ కరణం ధర్మశ్రీ చోడవరం నియోజకవర్గంలో ఉన్నటువంటి ఏకైక ప్రధాన ఫ్యాక్టరీ గోవాడ షుగర్ ఫ్యాక్టరీ లో ఉన్నటువంటి రైతాంగం నష్టాల్లో ఉండకూడదని ఎలాగైనా ప్రభుత్వంతో మాట్లాడి అప్పుల్లో కూలిపోయిన ఈ ఫ్యాక్టరీ ని మూతపడకుండు నన్ను నమ్మి నా ఈ ప్రజానీకానికి ఈ షుగర్ ఫ్యాక్టరీ ని కాపాడుకోవాలని దృడ సంకల్పంతో పట్టు వీడని విక్రమార్కుడిలా నిత్యం వై వి సుబ్బారెడ్డి సహాయ సహకారాలతో ముఖ్యమంత్రి దృష్టికి ఎన్నోసార్లు తీసుకెళ్తూ 170 కోట్ల అప్పుల్లో ఉన్న ఫ్యాక్టరీకి సుమారుగా 130 కోట్ల ప్రభుత్వం నుంచి బకాయిలు తీసుకొచ్చి అప్పులు తీర్చడం జరిగింది ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తెలిపారు. ఈ రోజు సంక్రాంతి కానుకగా వచ్చినట్లుగా 12 కోట్ల 80 లక్షల రూపాయలు రైతులకు టన్నుకు 350 రూపాయలు చొప్పున 7 కోట్ల 80 లక్షల రూపాయలు కార్మికులకు పెండింగ్ లో ఉన్న జీతాలు మరియు రిటైర్మెంట్ అయినటువంటి కార్మికులకు బియ్యపు ఎగ్రస్టాగ్రేషియ నిమిత్తం ఐదు కోట్ల రూపాయలు ఈ రెండు రోజుల్లో చెల్లించడం జరుగుతుంది అని అన్నారు. షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం మరియు రైతన్నలు తరపున వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మరియు వై వి సుబ్బారెడ్డి కి ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





## ఇంటింటికి అయోధ్య శ్రీ రాముని అక్షింతలు



**అచ్యుతాపురం జనవరి 11మేజర్ న్యూస్..** శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం అయోధ్యలో భవ్యమైన రామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అయోధ్య శ్రీ రాముని స్పర్శిత అక్షింతలు వితరణ కార్యక్రమం శ్రీకారం చుట్టారు. విశ్వవ్యాప్తంగా 2024 జనవరి 1 నుండి 15 వరకు జరిగే శ్రీరామ పూజిత అక్షింతలు వితరణ కార్యక్రమంలో భాగంగా శనివారం చీమలాపల్లి లో ధర్మరక్షా సమితి ఆధ్వర్యంలో భక్తిశ్రద్దలతో హనుమాన్ జెండాలతో ఊరేగింపు గా ఇంటింటికి వెళ్లి అందజేసారు. ఈ కార్యక్రమంలో "సమరసతా సేవా ఫౌండేషన్" ఎలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ అక్షింతలు పూజామందిరము లో ఉంచుకొని ప్రతిరోజు "శ్రీరామ్ జయరామ్ జయ జయ రామ్" అను మంత్రము పఠిస్తూ పూజించాలని ఈ నెల 22 వ తేదీన జరుగు ప్రాణప్రతిష్ట కార్యక్రమం మీ సమీప రామాలయాలలో జరుగు సామూహిక పూజాకార్యక్రమాలు లో పాల్గొని టీవీ లో ప్రత్యక్ష ప్రసారం తిలకించాలని సాయంత్రం ప్రతీ ఒక్కరు పూజా మందిరంలో రెండు, గుమ్మానికి ఇరువైపులా రెండు ,తులసి కోట దగ్గర ఒకటి మొత్తం 5 దీపాలు వెలిగించి అనంతరం ఇంటిల్లిపాదీ అక్షింతలు తలపై వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శీయాద్రి బుజ్జి, ఎమ్ పి టి సి,"సమరసతా సేవా ఫౌండేషన్ "యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు,అర్ ఎస్ ఎస్ సి హెచ్ రాజు, మజ్జి రమణ, కుమార్ ,తోట శ్రీను, శంకర్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కృతజ్ఞతాభి వందనములు

**- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం**



అనకాపల్లి రూరల్, జనవరి 12, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా పలకా రవి నియమితులైనందుకు, శనివారం ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి ని శనివారం ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, రాష్ట్ర పరిశ్రమలు శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పార్లమెంట్ సభ్యురాలు బీశెట్టి వెంకట సత్యవతికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న ఎలక్షన్లలో అందరూ కలిసికట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలని సుబ్బారెడ్డి తెలిపారని పలకా రవి తెలిపారు.

## హత్య కేసులో 13 మంది నిందితులు అరెస్ట్.



పాయకరావుపేట డిసెంబర్ 13 మేజర్ న్యూస్:పాయకరావుపేట మండలం పెద రామభద్రపురం గ్రామంలో ఈ నెల 11వ తేదీన జరిగిన ఘర్షణలో గంపల నూకరాజు అనే వ్యక్తి మృతి చెందగా పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ కేసు విషయంలో శనివారం పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో ఏ.ఎస్.పి అదిరాజ్ సింగ్ రాణా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ హత్యకేసు తో సంబంధం ఉన్న 13 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కేస్ లోని మరో నిందితుడు సీలి సూరిబాబు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నాడని డిశ్చార్జ్ అనంతరం అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తామని తెలిపారు. కేసు దర్యాప్తులో పోలీస్ సిబ్బంది ఐదు బృందాలుగా ఏర్పడి 13 మంది ముద్దాయిలను 24 గంటల గడవకముందే అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పాయకరావుపేట సి.ఐ పి. అప్పలరాజు,నర్సీపట్నం రూరల్ సీ.ఐ ఎస్.రమణయ్య,ఎస్.ఐ లు పి.రమేష్,జోగారావు,విభీషణరావు,ఏ.ఎస్.ఐ గోవింద్ తదితరులు పాల్గొన్నారు

# తెలుగు రాష్ట్ర ప్రజలందరికీ భోగి శుభాకాంక్షలు

## - రాష్ట్రానికి పట్టిన జగనాశురని ఓడించాలి



కోటబొమ్మాలి, జనవరి 13, మేజర్ న్యూస్: తెలుగు రాష్ట్ర ప్రజలందరికీ మరి యు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, అభిమానులకు, రైతన్నలకు, నిరు ద్యోగ యువతి, యువకులుకు, వివిధ వ్యాపార వర్గాల వారికి మరియు అధికా రులకు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు బోగీ మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ బోగీ బోగ బాగ్యాల తో కుటుంబ సభ్యుల తో జరుపు కోవాలని అలాగే సంక్రాంతి పండగ ప్రతి ఒక్కరి ఇంట్లో సంతోషాలతో మీరు మీ కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని అలాగే ఆయురారోగ్యాలతో మన మందరం ఉండాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్లుగా రాష్ట్రంలో నష్టం జరగని రం గం అంటూ లేదు. భోగి అంటే అందరికీ భోగ, భాగ్యాలు కలగాలని కోరుకునే పండగ. అలాంటి పండగనాడు రైతు, నిరుద్యోగి, వ్యాపారి అందరూ భవిష్యత్ కోల్పోయి అంధకారంలో ఉన్నారు. అంతేకాకుండా ఈ ఏడాది రాష్ట్రానికి పట్టిన జగనాశుర ఓటమితో రాష్ట్ర ప్రజలందరికి చంద్రన్న సారథ్యంలో అందరికీ భోగ భాగ్యాలు, సిరి సంపదలు కలగాలని కోరుకుంటూ "జగనాసుర చీకటి పాలన"ను రేపటి భోగీ మంటల్లో దహించి వేయడానికి అందరూ ముందుకు కోరారు.

# తెదేపాలో చేరిన తాళ్లవలస పలు వైకాపా కుటుంబాలు



కోటబొమ్మాలి, జనవరి 13, మేజర్‌న్యూస్: నిమ్మాడ తెదేపా క్యాంపు కార్యలయంలో సంతబొమ్మాళి మండలం తాళ్లవలస గ్రామానికి చెందిన పలు వైసిపి కుటుంబాలు రాష్ట్ర తెదేపా అధ్యక్షులు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో శనివారం చేరారు. వారిని అచ్చెన్నాయుడు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని నమ్ముకొని గత ఎన్నికలలో ఓటు వేసిన ప్రతి నాయకులు సైకో పాలన వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, మన ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని అన్నారు. అంతేకాకుండా గ్రామాలు అభివృద్ధి అచ్చెన్నతోనే సాధ్యమని, వైకాపా పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. తాళ్లవలసకు చెందిన వారిలో మార్పు మన్మధరావు, మార్పు సూర్య నారాయణ, గున్న మల్లేష్, బెందాళం కృష్ణ, ప్రగడ నారాయణ,చమళ్ళ రాములు, గున్న పాపారావు, వల్లభ అప్పారావు, దాసరి రమణమూర్తి, గున్న రాము, మార్పు రామారావు, మార్పు రమణయ్య, దాసరి కృష్ణమూర్తి వైకాపా నుండి తెదేపాలో చేరారు. వారితో పాటు రాష్ట్ర తెదేపా బీసీ సెల్ అధ్యక్షులు బోయిన గోవిందరా జులు పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సత్యనారాయణ మోడర్న్ రైస్ మిల్ పై క్రిమినల్ కేసు

పాలకొండ, జనవరి 13, మేజర్‌న్యూస్: రైతుల వద్ద నుండి అదనంగా ధాన్యం తీసుకుంటే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఈ నెల 7వ తేదీన హెచ్చరించినప్పటికి అందుకు పాల్పడిన పాలకొండకు చెందిన శ్రీ సత్యనారాయణ మోడర్న్ రైస్ మిల్ పై క్రిమినల్ కేసు శని వారం బుక్ చేశారు. వివరాలు పరిశీలిస్తే జియ్యమ్మవలస మండలం అలమండ గ్రామానికి చెందిన డోల్లు సతీష్ తన ధాన్యాన్ని విక్రయించగా పాలకొండకు చెందిన శ్రీ సత్యనారాయణ మోడర్న్ రైస్ మిల్ కు రవాణా చేశారు. అయితే 62 కిలోలు అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు సంబంధించిన మొత్తాన్ని మోడర్న్ రైస్ మిల్ యాజమాన్యం ఫోన్ పే ద్వారా చెల్లించాలని డిమాండ్ చేయడంతో సతీష్ తప్పనిసరి పరిస్థితిలో చెల్లించారు. ఇదిలా ఉండగా తన వద్ద ధాన్యం డిమాండ్ చేయడం, ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లింపులపై నేరుగా జిల్లా కలెక్టర్ కు సతీష్ శుక్రవారం పిర్యాధు చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తక్షణం స్పందించి క్రిమినల్ కేసు పెట్టాలని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం డి నాయక్ ను ఆదేశించగా పాలకొండ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు. సతీష్ కు ముందుగా అతను చెల్లించిన నగదును వెంటనే ఇప్పించారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పంది స్తూ ఒక్క గింజ ధాన్యం అదనంగా తీసుకున్నా చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ హెచ్చరించినా ప్రవర్తన మార్చుకోకపోతే చట్ట రీత్యా చర్యలు ఉంటా యని ఆయన స్పష్టం చేశారు. రైతులు ఒక్క గింజ ధాన్యం కూడా అదనంగా మిల్ల ర్లకు ఇవ్వరాదని ఆయన కోరారు. రైతులను దోపిడీ చేయుటకు ప్రయత్నిస్తే క్రిమిన ల్ చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నామని ఆ యన అన్నారు.ఎవరైనా అడిగితే వెంటనే ధాన్యం కొనుగోలు జిల్లా కంట్రోల్ రూ మ్ నంబరు 08963-293037, 7702003582., జిల్లా కలెక్టర్ సిసి ఫోన్ నం బరు - 8333813243 కు వెంటనే సమాచారం అందించాలని ఆయన కోరారు.

# బీసీల ప్రగతి టీడీపీతోనే సాధ్యం

## -మాజీ శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి



నరసన్నపేట, జనవరి 13, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పిలుపు బీసీల చైతన్య యాత్ర జయహో బీసీ కార్యక్రమం భాగంగా పోలాకి మండలం, జాడురు,పీరువాడ, గతలవలస, వనవిష్ణుపురం,కోడూరు, మగతపాడు, గుప్పాడపేట, గుల్లవాని పేట, కొత్తరేవు, రాజరాంపురం, అంపలాం, పోలాకి గ్రామం విచ్చేశిన బీసీ నాయకులకు, మాజీ శాసన సభ్యులకు బగ్గు రమణమూర్తికి ఘన స్వాగతం ఫలికిన గ్రామ నాయకులు,బీసీ సభ్యులు.. అనంతరం గ్రామంలో వైసీపీ ప్రభుత్వం బీసీ లపై చేశిన దాడులు ముద్రించిన కరపత్రాలు రూపేణా పంపిణీ చెయ్యడం జరిగింది.. అంతరం పోలాకి గ్రామంలో ఏర్పాటు చేశిన బహిరంగ సభలో పాల్గొని రమణమూర్తి మాట్లాడుతూ... ప్రజల కోసం నిరంతరం శ్రమించిన అప్పటి ఎన్టీఆర్ ఇప్పుడు చంద్రబాబునాయుడు జీవన శైలిబీసీల జీవనశైలి ఒక్కటే,అని ఒక్క అవకాశం అని పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగింది. సరేనా ఆర్థిక ప్రణాళిక లేకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసి బీసీలఉపాధివకాశాలు, అభివృద్ధి లేకుం డ చేశింది అని అన్నారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు పరచకుండ 55నెలలు ని యంత పాలనలో బీసీలపై హత్యలు, అరాచకాలు చేయడంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ముందంజలో ఉందిఅని బీసీల ప్రగతి తెలుగుదేశంతోనా సాధ్యమని రా కదలిరా బీసీ సోదర అనే నినాదంతో పిలుపునివ్వడం జరిగింది.ఈకార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ కుమార్, పార్లమెంట్ యాదవ సాధికారిత కన్వీనర్ ఇప్పిలి జగదీశ్వర్ రావు, జిల్లా నగర సాధికారిత కన్వీనర్ నల్లన వెంకునాయుడు, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బగ్గు అర్చన, జిల్లా ఆర్గనైజేషన్‌సెక్రటరీ మైలపల్లి త్రినాధ్ మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి గోండు మురళి కృష్ణ, సీనియర్ నాయకులు రోనాంకి కృష్ణం నాయుడు, సూరపు నారాయణ దాసు, బైరి భాస్కర్ రావు, లూకాలపు రాంబాబు, మహిళ సెక్రటరీ లబ్బా ధనలక్ష్మి జనసేన నాయకులు దండాసి ,వరద వరలక్ష్మి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు రైతులకు జగనన్న సంక్రాంతి కానుక

## - 12 కోట్ల 80 లక్షలు ప్రభుత్వ నిధులు మంజూరు
## - పండుగ వేళ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తీపి కబురు
## - రైతులకు కార్మికులకు, బకాయిలు చెల్లింపు

చోడవరం, జనవరి 13, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గోవాడ సుగర్ ఫ్యాక్టరీ చెరకు రైతులకు జగనన్న సంక్రాంతి కానుకగా 12 కోట్ల 80 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులను మంజూరు చేసినట్లు, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శనివారం తెలిపారు. చోడవరం వైసిపి కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో చెరకు రైతులకు, కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు పేరుకుపోవడంతో చొరవ తీసుకొని జిల్లా మంత్రులు బూడి ముత్యాల నాయుడు, గుడివాడ అమర్నాథ్, ఉత్తరాంధ్ర ఇంచార్జ్ వై.వి సుబ్బారెడ్డి కి సమస్యను వివరించానన్నారు. చెరకు బకాయిలపై ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో, తక్షణం స్పందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెరకు రైతు సమస్యలు పరిష్కరించేందుకు 12 కోట్ల30 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయడంతో పాటు, ఏపీ ట్రాన్స్కోర్ట్ ద్వారా ఫ్యాక్టరీ కి రావాల్సిన 50 లక్షల రూపాయలను మంజూరు చేయించడంతో శుక్రవారం రాత్రి గోవాడ సుగర్స్ ఖాతాలో జమ చేసినట్లు ధర్మ శ్రీ తెలిపారు. దీంతో చెరకు రైతుల బకాయిలతో పాటు, కార్మికులకు ఇవ్వవలసిన జీతాలను చెల్లింపుల ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. 2019 నాటికి 160 కోట్ల అప్పుల ఊబిలో ఉన్న



గోవాడ సుగర్స్ ను ఆర్థిక కష్టాల నుండి గట్టెక్కించేందుకు ప్రభుత్వం చిత్తశు ద్ధితో పనిచేస్తుంటే, కొందరు పనిగట్టుకొని బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, రైతులు గమనించి, రాబోయే ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాగా నిధులు మంజూరు చేయడం పట్ల ఫ్యాక్టరీ ఎండి సన్యాసినాయుడు, కార్మిక సంఘం యూనియన్ నాయకులు భాస్కర రావు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే ధర్మశ్రీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు డి వెంకట్రావు,డివిఆర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్య రావు, పి నర్సింగరావు ,బొడ్డేడ సూర్యనారాయణ, కాండ్రేగుల డేవిడ్, బండారు సత్యనారాయణ, మల్ల శ్రీనివాసరావు,తంగుడు బిల్లి జగ్గారావు వైసిపి నాయకులు, కార్యకర్తలు చెరుకు రైతులు కార్మికులు పాల్గొన్నారు.

# కోమార్తి- బద్రి బీ.టీ రోడ్డు ప్రారంభించిన ధర్మాన కృష్ణ దాస్



నరసన్నపేట, జనవరి 13, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలం కోమర్తి నుండి బద్రి గ్రామం వరకు రూ. 25 కోట్లతో నూతనంగా నిర్మించిన బిటి రోడ్డును ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ నరసన్నపేట వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాడికలో పాము కాటుకు మహిళ మృతి

## కేసు నమోదు: ఎస్సై. లోకేశ్వరరావు..!

మెరకముడిదాం, జనవరి 13, మేజర్‌న్యూస్: మెరకముడిదాం మండలం యాడిక గ్రామంలో పాము కాటుకు గురై సావు. బాలమ్మ 33 శనివారం మృతి చెందారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మృతురాలు సావు.బాల మ్మ శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలు సమయం లో తమ పొలం లో మొక్క జొన్న పంట చూసేందుకు వెళ్ళిన సమయంలో గుర్తు తెలియని పాము కాటుకు కు గురై కోమాలోకి వెళ్ళి పోయింది.. వెంటనే ఆమె భర్త శ్రీను బాలమ్మ ను చీపు రుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించారు. పరిస్తితి విషమించడంతో విజయ నగరం సర్వ జన ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. అయితే ఆమె మృత్యువుతో 24 గంటలు పోరాడి శనివారం 12 గంటలు సమయం లో మృతి చెందారు.మృతురాలుకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బుదరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ బి.లోకేశ్వరరావు ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పల్లె పిలుస్తుంది - రా కదిలి రా



పలాస, జనవరి 13, మేజర్‌న్యూస్: తెలుగువారికి అత్యంత ముఖ్యమైన పండు గలలో ఒకటైన సంక్రాంతి పండుగకు బయట ఉన్నవారు తమ సొంత ఊర్లకు వెళ్లి పండుగ జరుపుకుంటారు.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ ఆధ్వర్యంలో సభ్యులందరూ తమ గ్రామాల్లో పండుగను ఆనంద భరితంగా జరుపుకుంటూ మన పార్టీ కి సంబందించిన కార్యక్రమాలు చేయాలని నిర్ణయిం చింది. అందులో భాగంగా 14 వ తేదీ ఉదయం రాష్ట్రానికి పట్టిన కీడు తొలగాల ని రాష్ట్రంలో జరుగుతున్న అరాచక,అవినీతి పాలనతో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొం టున్న ఉద్యోగ, ఉపాధి సమస్యలు అస్తవ్యస్తమైన రోడ్లు, ఇసుక,మద్యం తదితర అవినీతి విషయాలను ఎండగడుతూ వాటిని భోగి మంటల్లో దహనం చేసి తన అద్భుతమైన, పారదర్శకమైన పరిపాలనతో రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టగలిగే చంద్రబాబు గారు ముఖ్యమంత్రి కావాలని కోరుకుందాం. 14 వ తేదీ సాయంత్రం మన పల్లె లోనే ఒకచోట చేరి రాష్ట్రం బాగు కోసం ప్రతీ ఒక్కరూ సంకల్పం తీసు కోవడం. అలాగే తమ తమ గ్రామాల్లో వున్న సమస్యలు మరియు రాబోయే తెలు గుదేశం ప్రభుత్వం లో ఎలాంటి అభివృద్ధి కోరుకుంటున్నారో ఒక తీర్మానం చేసి దాన్ని టీడిపి గ్రామ ప్రెసిడెంట్ కు సమర్పించడం. అక్కడే ఒక హెల్ప్ డెస్క్ పెట్టుకొని గ్రామంలో ఉన్నవారి ఓట్లు చెక్ చేసుకోవటం కోసం సహకరించ టం. 15 వ తేదీ ఉదయం రాష్ట్ర అభివృద్ధి ని కాంక్షిస్తూ బాబు గ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు, యువగళం లేదా రీబిల్డ్ ఏపీ (ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణం) అనే కాన్సెప్ట్ లతో ముగ్గులను చేసి వాటితో సెల్ఫీలు దిగి మన సోషియల్ మీడియాలో పోస్ట్ చేయడం. ఇలా మన పండుగ సంప్రదాయం లోనే పార్టీ కి ఉపయోగపడే ప్రోగ్రామ్స్ చేసి మనవంతు పార్టీకి సహకరిద్దాం..తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకుందాం.

# పేదలకు దుప్పట్లు పంపిణి



శ్రీకాకుళం, జనవరి 13, మేజర్‌న్యూస్: ఆముదాలవలస నియోజకవర్గం పొందూరు మండలం కింతలి గ్రామంలో కీ"శే" శ్రీ దుంపల వెంకట సత్యనారా యణ-లక్ష్మీకాంతం జ్ఞాపకార్థంతో పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో పా ల్గొన్న పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, మాజీ శాసన సభ్యులు కూన రవికుమార్ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లె గూటికి పండగొచ్చింది

## - కొనుగోలుగా దారులతో కిక్కిరిసిన నరసన్నపేట
## - తమ ఆత్మీయులు, బంధువులతో పల్లెలు పులకరిస్తున్నాయి



నరసన్నపేట, జనవరి 13, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణం పట్టణం సం క్రాంతి సాగుతో మెరిసిపోతుంది. పండగ వాతావరణం పేటలో స్పష్టంగా కనబడు తుంది. పరిసర ప్రాంత ప్రజలతోకిక్కిరిసిపోతుంది. నూతన వస్త్రాల కొనుగోలుతో అన్ని వస్త్రాల షాపులు కలకలలాడుతున్నాయి. నరసన్నపేట పట్టణం ప్రధాన రహ దారి, కాలేజీ రహదారి, మార్కెట్ ప్రాంతాలు కిక్కిరిసిపోయి కొనుగోలుదారులతో నిండిపోయాయి. వస్త్రాలు కిరాణా కూరగాయలు పండగ సామాన్లు కొనుగోలుతో అన్ని షాపులో కిటకిటలాడుతున్నాయి. రహదారిపై ట్రాఫిక్ అధిక రద్దీ ఏర్పడింది. పట్టణంలో రోడ్డు దాటే ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు అవసరాన్ని స్థానికులు గుర్తించారు. వాహనాలు రద్దీ అధికంగా కనిపించింది. దూర ప్రాంతాల నుంచి పల్లె ప్రాంతాలకు వలస కార్మికులు ఉద్యోగులు చేరుకుంటున్నారు. పల్లె ప్రజలు సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సంక్రాంతి శోభ ముందుగానే పట్టణ ప్రాంతాలలో కనిపిస్తుంది. పల్లెలు జనాలతో నిండుకున్నాయి. తమ ఆత్మీయులు బంధువులు రాకతో పల్లె పలకరిస్తుంది. సంక్రాంతి ఆనందాలు పల్లె గూటికి చేరుకున్నాయి.

# నిరుపేదలకు 'చారిటీ బాక్సు' సాయం

## - బియ్యంతో పాటు 15 రకాల వస్తువులు

నరసన్నపేట, జనవరి 13, మేజర్‌న్యూస్: సంక్రాంతిని పురస్కరించుకొని 'చారిటీ బాక్సు' ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నిరుపేదలకు నిత్యావసరాలు అందజేశారు. విశాఖపట్నం, బాపట్ల జిల్లా మార్టూరు, పాయకరావుపేటలోని మాసాహెబ్ పేట, శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలోని పెద్దపేట శివాలయం దగ్గర నిరాశ్రయులకు నిత్యావసరాలు అందజేశారు. ఒక్కో కిట్లో 15 రకాల వస్తువులు, 15 కేజీల బరువు గల సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చారిటీ బాక్సు ప్రతినిధి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగు లోగిళ్లలో సంక్రాంతి పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఎంతో ఉత్సాహంగా ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. పేద, ధనిక తేడా లేకుండా పండుగ మూడు రోజులు అందరూ సంతోషంగా గడుపుతారని చెప్పారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని అత్యంత దయనీయంగా జీవనం గడుపుతున్న కుటుంబాలను ఎంపిక చేసి ఈ నిత్యావసరాలు అందజేశామన్నారు. చారిటీ బాక్సు ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు నిరుపేదల పక్షానే నిలిచిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో చారిటీ బాక్సు తరుపున సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అమలాపురంలో కొప్పుల భాస్కరరావు ఆధ్వర్యంలో నెలలో రెండు సార్లు అన్నదానం చేస్తున్నామని తెలిపారు. విశాఖపట్నంలోని నిరుపేద విద్యార్థి చదువు బాధ్యతను చారిటీ బాక్సు తీసుకుందన్నారు. అందులో భాగంగా రెండో ఏడాది కాలేజీ ఫీజు 36 వేలు



చెల్లించామన్నారు. బాపట్ల జిల్లాలోని ఓ దివ్యాంగుడికి 35 వేలు విలువ చేసే ఎయిర్ ఫిల్లింగ్ మిషన్ అందజేశామన్నారు. ఇటీవల రెండు కుటుంబాలకు కుట్టు మిషన్లు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నూకరాజు, ఉణ్ణ శ్రీనివాస రావు దంపతులు,మరియు వాసు,పూర్ణ నాగరాజు, వెంకటరమణ, ధర్మారావు, అనిల్ కేదార్, శ్రీదేవి, ఉమామహేశ్వరరావు, శివాలయం పురోహితులు విజయశంకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# 17 సూర్య శ్రీకాకుళం

# బ్రతుకు భారమైన వేళ పైకి లేచిన ఆటో



నరసన్నపేట, జనవరి 13, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలో పాత బస్టాండ్ సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద ఆటో అదనపులోడుతో వెనుక భాగం బరువు అధికమై ముందు చక్రాలు గాలిలోకి తేలిపోయాయి. హఠాత్ పరిణామానికి ఉలిక్కిపడ్డ ఆటో డ్రైవర్ స్థానికుల సహాయంతో ముందు భాగాన్ని భూమి పైకి వంచాడు. వెనక భాగంలో అధిక బరువు ఎక్కించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని, ఆటో వెనుక వైపు ప్రయాణికులు గాని ఉండి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని స్థానికులు అనుకున్నారు. సామాన్య మధ్యతరగతి కుటుంబాలు బ్రతుకులు భారమైన వేళ ఇటువంటి సంఘటన జరగడం నిత్య కృ త్యముగా మారాయి. తలకి మించిన భారమే అయినా పండగ వేళ అదనపు ఆదా యము అనే చిన్న ఆశతో ఆటో లో అధిక బరువుతో వెళ్తూ ఒక్కసారిగా వెన కవైపు లేవడంతో స్థానికలు వెంటనే గమనించి ఆటో ని ఏ ప్రమాదం లేకుండా పట్టుకొని మళ్లీ యధాస్థితికి తేవడానికి ప్రయత్నించడంతో తోఎవరికి ఎలాంటి ప్ర మాదం జరగలేదు, వెంటనే స్పందించిన స్థానికులకు ధన్యవాదాలు ఆటో డ్రైవరు.

# పలువురిని పరామర్శించిన గౌతు శివాజీ



పలాస, జనవరి 13, మేజర్‌న్యూస్: పలాస నియోజకవర్గం మందస మండలం బహాడపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన సాలిన వరలక్ష్మి,మండల కిస్టమ్మ,పులారి రాఘవులు కుటుంబ సభ్యులును పరామర్శించి వారి మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేసిన మాజీ మంత్రి గౌతు శ్యామ్ సుందర శివాజీ ఈ పరామర్శ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బావన దుర్యోధన,జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు, లబ్బ రుద్రయ్య, ముడిమించి నవీన్, సాలిన పెద్ద వెంకయ్య,సార సోమేశ్వర రావు,సాలిన జానకిరావు మరియు ఆ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బసివలసలో సిసి రోడ్లు



నరసన్నపేట, జనవరి 13, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలం బాలసిమ పంచాయతీ బసివలస గ్రామంలో ప్రధాన వీధి సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభిం చిన బాలసీమ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ఆరంగి శ్రీనివాసరావు, నరసన్నపేట మండల వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు పాగోటి గోవిందరావు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ బసివలస గ్రామ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్ర మాలను గత నాలుగేళ్లుగా చేపట్టడం జరిగిందని, నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ సహకారంతో యువ నాయకులు కృష్ణ చైతన్య ప్రత్యేక సహాయ సహకారాలతో ఎంపీపీ ఆరంగి మురళీధర్, జడ్పిటిసి ప్రతినిది చింతు రామారావు బాలసీమ పంచాయతీ పై ప్రత్యేక దృష్టి సారించి పలు అభివృద్ధి పథకాలకు, సంక్షేమ కార్యక్రమాలకు చేయూతను అందించారని, వాటిలో భాగం గా ప్రధాన రహదారిసీసీ రోడ్డు నిర్మాణం పనులనుచేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావాడ ప్రసాద్ రావు, రెడ్డి శ్రీరాములు, లింగి బేరి అప్పల రామయ్య, గ్రామ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## జీవీఎంసీలో శానిటరీ సూపర్వైజర్ పోస్టుల పేరిట వసూళ్ళు

### నిరుద్యోగులు దళారులను నమ్మి మోసపోవద్దు. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి.



**విశాఖపట్నం, జనవరి 13 మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో ప్రజారోగ్య విభాగం నందు శానిటరీ సూపర్వైజర్ల ఉద్యోగాలను భర్తీ చేస్తున్నట్లు కొంతమంది దళారులు వసూళ్లకు పాల్పడుతున్నారని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జివిఎంసి ప్రజారోగ్య విభాగంలో ఎటువంటి సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయడం లేదని ఆమె పేర్కొన్నారు. దళారులను నమ్మి నిరుద్యోగులు మోసపోవద్దని, ఉద్యోగాల కొరకు నిరుద్యోగులు ఎటువంటి సొమ్ములు ఎవరికీ చెల్లించరాదని తెలిపారు. జివిఎంసిలో శానిటరీ సూపర్వైజర్ నియామకాల కోసం ప్రభుత్వం ఎటువంటి జాబ్ నోటిఫికేషన్ జారీ చేయలేదన్నారు. కావున నిరుద్యోగులు జాగ్రత్త వహించి అసత్య ప్రచారాలను నమ్మవద్దని, దళారుల నమ్మి మోసపోవద్దని మేయర్ తెలిపారు.

# జీతాలు పెంచే వరకు సమ్మె చేస్తాం

**విశాఖపట్నం, జనవరి 13 మేజర్‌న్యూస్:** అంగన్‌వాడీలు సి.ఎం. జగన్‌మోహన్‌రెడ్డి గారి మొండి వైఖరిని నిరసనగా, వేతనాలు పెంచేవరకు సమ్మె చేస్తామని హెచ్చరిస్తూ ఈ రోజు జీవీఎంసీ గాంధీ విగ్రహం దీక్ష శిబిరం వద్ద భోగి మంటలు వేసి అందులో జివో నెం. 2 (ఎస్మాచట్టం) దగ్ధం చేసారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ విశాఖజిల్లా గౌ? అధ్యక్షురాలు పి.మణి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల అవమానకరమైన పద్ధతుల్లో వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిన్న విజయవాడలో జరిగిన చర్చల్లో తీవ్ర నిరాశపర్చాయి. వేతనం పెంచమని ఖరాఖండిగా చెప్పి అదే సమయంలో ఉద్యోగాలు తీసేస్తామని ఇస్తున్న నోటీసులతో అంగన్‌వాడీ భయపడరు. ప్రభుత్వ ఉద్యోగులతో సరి సమానంగా మట్టిఖర్చులు ఇస్తున్నామని చెప్పిన ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఎందుకు ఇవ్వదు?, ఐఆర్ ఎందుకు ఇవ్వదు? డివి, హెచ్‌ఆర్ఎ ఎందుకు ప్రకటించదు?. ప్రభుత్వం యొక్క ముఖ్యంగా ముఖ్యమంత్రి యొక్క నిరకుంశవైఖరి, నిర్లక్ష్యం, బెదిరింపులు మొదల్కెన అప్రజాస్వామిక చర్యల పట్ల సమాజం యావత్తు తీవ్ర నిరసనను తెలియజేస్తుంది. ఈ నేపధ్యంలో వేతనాలు పెంచేవరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరిస్తున్నాము. పండగ 3 రోజులు దీక్ష



శిబిరంలోనే నిరసన వ్యక్తం చేస్తాం. 17వ తారీఖు నుండి నిరవధిక నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, సిఐటియు నాయకులు వై.రాజు, జి.అప్పలరాజు, పి.వెంకటరెడ్డి, శివ, ఎఐటియుసి నాయకులు పడాల రమణ



గారు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎ.నూకరత్నం, ఎం.వెంకటలక్ష్మి, కృపా, విజయ, పద్మ, రాధ, ఈశ్వరమ్మ, నాగేశ్వరి, విజయలక్ష్మి, శ్యామల, రామలక్ష్మి తదితరులు నాయకత్వం వహించారు.

## రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి ప్రభాకర్



**భీమునిపట్నం, జనవరి 13, మేజర్‌న్యూస్ :** గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు విశాఖ, విజయనగరం, అలురి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ మాజీ రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బరెడ్డి చొరవతో భీమిలి నియోజకవర్గం స్థానిక శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆశిసులతో రాంభుక్త.ప్రభాకర్ నాయుదు ని రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి గా నియమించిన సందర్భంగా స్థానిక శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుని కలిసి కృతజ్ఞతలు చెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బింగి హరికిరణ్ రెడ్డి, కొయ్య. రామక్రిష్ణ, ప్రగడ చంటి, అప్పికొండ క్రిష్ణ ,తాడివడ లక్ష్మణ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**గాజువాక, జనవరి 13, మేజర్‌న్యూస్ :**జీవీఎంసీ పరిధి 76వ వార్డ్ లో సుమారు 63 లక్షల వ్యయంతో రోడ్లు కాలువలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి , 76వ వార్డ్ కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు పాల్గొని శంకుస్థాపన చేశారు. నాగిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో వార్డుల అభివృదే ప్రధాన ఎజెండగా పనిచేస్తున్నమని తెలియజేశారు.వార్డ్ కార్పొరేటర్ గంధం శ్రీనివాస్ రావు గారు మాట్లాడుతూ వార్డ్ ని మరింత అభివృద్ధి చేయదానికి కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇన్చార్జ్, 70 వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి రామచంద్రరావు (చందు),దొడ్డి రమణ, వార్డ్ అధ్యక్షులు భాశెట్టి అప్పారావు, కార్య దర్శి తాటికొండ సుదర్శన్ రావు, మంత్రి శంకర్ నారాయణ, వియ్యపు వెంకన్న, జీత్తుక రాజు, కోన వెంకట రావు, పీత రమణ తదితరులు పాల్గొన్నారు.



## సిఐ గా బాధ్యతలు స్వీకరించిన బాలసుర్యరావు



పరవాడ జనవరి 13 మేజర్ న్యూస్‌స్థానిక పోలీస్ స్టేషన్ నూతన సిఐ గా ఎస్ బాల సూర్యరావు పదవి బాధ్యతలు స్వీకరించారు. శనివారం డిఎస్పి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం సీఐ బాల సూర్యరావు పోలీస్ స్టేషన్ కు చేరుకుని ఇప్పటివరకు ఇక్కడ సిఐగా పనిచేసిన పి ఈశ్వరరావు నుండి బాధ్యతలు స్వీకరించారు. నూతన సీఐగా నియమితులైన బాల సూర్యరావుకు గతంలో పరవాడ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేసిన అనుభవం ఉంది. సాధారణ ఎన్నికల్లో భాగంగా ఎలక్షన్ కమిషన్ ఆదేశాలతో సీఐలు బదిలీలు జరిగాయి. ఇప్పటివరకు ఇక్కడ సిఐగా పనిచేసిన ఈశ్వరరావును శ్రీకాకుళం జిల్లా బుగ్గ సిఐగా బదిలీ చేశారు.

## రాంకీ ఉద్యోగులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించిన డి.ఎస్.పి



పరవాడ జనవరి 13 మేజర్ న్యూస్ రహదారి భద్రతా నియమాలు పాటిస్తూ వాహనాలను సక్రమమైన పద్ధతిలో నడపాలని స్థానిక డిఎస్పి సత్యనారాయణ అన్నారు. శనివారం ఫార్మాసిటీ దవలపర్ రామ్కి కార్యాలయ ఆవరణలో స్థానిక సీఐ బాల సూర్య ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మరియు పరిశ్రమల్లో తీసుకోవలసిన భద్రతాచర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎస్పి సత్యనారాయణ మాట్లాడుతూ ఫార్మా ఉద్యోగులు తమ ప్రయాణ సమయంలో రోడ్డు భద్రత ప్రమాణాలను పాటిస్తూ ప్రయాణం చేయాలని సూచించారు .పరిశ్రమల్లో తగిన భద్రతా ప్రమాణాలు పాటించి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకునే విధంగా అందరూ తగిన శిక్షలు తీసుకోవాలని అన్నారు. అశ్రమంలో గాని రోడ్డుపై కానీ అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ రకంగా వ్యవహరించాలి ఏ రకమైన చర్యలు చేపట్టాలని విషయాలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. పరవాడ ఫార్మాసిటీ పరిధిలోగల అన్ని పరిశ్రమల ఉద్యోగులకు రోడ్డు భద్రత మరియు పరిశ్రమల్లో భద్రతా చర్యలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఇకపై నిర్వహించి ఉద్యోగులు కార్మికుల కు అవగాహన కల్పించడానికి తగిన చర్యలు చేపడుతున్నట్లు సీఐ బాల సూర్యరావు ఒక ప్రకటనలో తెలిపారు

## జగనన్న బి.సి.కాలనీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి



**బాడంగి, జనవరి 13, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంత ప్రజల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గ అన్నారు.శనివారం సాయంత్రం రావివలస గ్రామంలో జగనన్న బి.సి కాలనీ రోడ్డు ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు ప్రారంభించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రావివలస గ్రామ ప్రజల కోరిక మేరకు కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించడం పట్ల స్థానిక ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే శంబంగి సోదరులకు స్థానిక సర్పంచ్ వైసీపీ నాయకులు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, వైస్ ఎంపీపీ బొమ్మినాయని రమేష్, సర్పంచ్ గణేష్ రాజు,ఎంపీటీసీ సింహాచలం, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మినాయని వెంకట నాయుడు,జెసిఎస్ కన్వీనర్ శంకర్రావు, మాజీ సర్పంచ్ పూడి ఆనందరావు,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుడు వికలాంగులకు నూతన వస్త్రాలు పంపిణీ



**భీమిలి జనవరి 13 మేజర్ న్యూస్..**భీమిలి మండలం బోడమెటపాలెం పంచాయతీలో స్థానిక జనసేన పార్టీ నాయకులు వారధి అప్పలనాయుడు గారు సంక్రాంతి పండుగ సందర్భంగా వృద్దులకు వికలాంగులకు నూతన వస్త్రాలు పంపిణీ కార్యక్రమం భీమిలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల నాగ సందీప్ మరియు భీమిలి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు నక్క శ్రీధర్ భీమిలి మండల జనసేన పార్టీ నాయకులు బోడమెట్టపాలెం పంచాయితీ జనసేన నాయకులు చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది.

# అరకులోయలోఅంగన్వాడీల ఆందోళన ఉధృతం

**అరకులోయ, జనవరి 13, మేజర్‌న్యూస్:** అరకులోయ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల ఆందోళన ఉధృతం అవుతోంది. తమ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె చేపడుతున్న అంగన్వాడీలు నిరసన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తున్నారు. 33 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు నిరవధిక సమ్మె చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదు. అంగన్వాడీ, అండ్ హెల్పర్స్ సంక్షేమ సంఘం నాయకులతో ప్రభుత్వ యంత్రాంగం చర్చలు జరుపుతున్నప్పటికీ ఫలించడం లేదు. దీంతో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు సిఐటియు సహకారంతో, పలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల ప్రతినిధుల ప్రోత్సాహంతో నిరసన కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారు. అరకులోయ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీల నిరవధిక సమ్మె కొనసాగుతూనే ఉంది. నిరవధిక సమ్మెలో భాగంగా ఇప్పటివరకు వివిధ రూపాల్లో నిరసన తెలిపిన అంగన్వాడీలు శనివారం భోగిమంటలు వేసి ఆమంటల్లో ఎస్మాచట్టం కాపీ ప్రతులను కాల్చి బూడిద చేశారు. అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శివి.ఉమామహేశ్వర రావు నేతృత్వంలో స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అంగన్వాడీ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు దురియా.నాగమ్మ, ఐసిడిఎస్ అరకులోయ ప్రాజెక్ట్ అంగన్వాడీ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కె. లక్ష్మి, పి.వెంకటలక్ష్మి, సునీత, శారద, నిర్మల, అరుణ, శాంతి, నాగమ్మ మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు, సహాయకుల న్యాయపరమైన డిమాండ్లను జగన్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు. 33 రోజులుగా నిరవధిక సమ్మె చేపడుతున్నప్పటికీ వైసీపీ ప్రభుత్వం



స్పందించకపోవడం బాధాకరమని వారు వాపోయారు. గ్రామాల్లో విశిష్ట సేవలందిస్తున్న అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని వారన్నారు. తమ సమస్యలు పరిష్కరించే అంతవరకు నిరవధిక సమ్మెను విరమించబోమని స్పష్టం చేశారు.

## అనకాపల్లి డిఆర్‌డిఎలో 8 కోట్లు అక్రమాలపై ఏపిఎంతో సహా ముగ్గురు సిసిలు సస్పెండ్

**గొలుగొండ, జనవరి 13, మేజర్‌న్యూస్:** అనకాపల్లి డిఆర్‌డిఎలో ఎనిమిది కోట్లు ఎస్‌హెచ్‌జి రుణాల్లో అక్రమాలకు బాధ్యులను చేస్తూ ఏపిఎంతో సహ ముగ్గురు సిసిలను సస్పెండ్ చేస్తూ ప్రాజెక్టు డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని, కానీ అసలైన ఇంటి దొంగలపై కూడా చర్యలు చేపట్టాలని ప్రజాసంకల్ప వేదిక(ఆర్‌టిఐ) రాష్ట్ర కార్యదర్శి జక్కు నరసింహమూర్తి డిమాండ్ చేశారు. అనకా పల్లి మండలం సత్యనారాయణపు రం గూండాలవీధి మరికొన్ని చోట్ల నకిలీ గ్రూపులు ఏర్పాటు చేసి సుమారు 8 కోట్ల అక్రమాలు జరిగాయని వెలుగు సిబ్బంది బ్యాంక్ వారితో చేతులు కలిపి స్వాహా చేశారని విచారణలో నిర్ధారించి గతంలో సత్యనారాయ ణపు రుంలో బాధ్యులను చేస్తూ సిసిని సస్పెండ్ చేశారని, ఇప్పుడు గుండాలవీధి అక్ర మాలకు బాధ్యులను చేస్తూ అనకాపల్లి ఏపిఎం నీలాచలం, సిసిలు ఎంయు జిఆర్.నాయుడు, కొండబాబు, లక్ష్మీలను సస్పెండ్ చేశారని కానీ అసలైన ఉద్యోగు లను తప్పించి కింది వారిని సస్పెండ్ చేయడం సరికాదని ఆయన చెప్పారు.

## ఆరిలోవలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించిన వంశీకృష్ణ



**ఆరిలోవ, జనవరి 13, మేజర్‌న్యూస్:**జీవియంసి 12 వ వార్డు పరిధిలో గల ఆరిలోవ లో శనివారం జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర అధ్యక్షులు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం ఆయన చేతుల మీదుగా జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి నిరుపేదలకు బియ్యం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని, పార్టీ కార్యాలయం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు సేవలు అందించాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్రాంతికి శుభాకాంక్షలు

విజయనగరం టౌన్ జనవరి 13 మేజర్‌న్యూస్: ప్రజలకు, రైతులకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, అధికారులకు భోగి మరియు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఓ ప్రకటనలో తెలిపారు. భోగభాగ్యాలతో ప్రతి ఒక్కరు వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. పాడిపంటలు సమృద్ధిగా అష్టైశ్వర్యములతో ప్రతి కుటుంబం ఆనందంగా వర్ధిల్లాలని కోరుకుంటూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగనవాడి వర్కర్ల పోరాటం 32వ రోజు



పరవాడ, జనవరి 13 ,మేజర్ న్యూస్:అంగనవాడి వర్కర్ల పోరాటం 32వ రోజుకి చేరుకుంది శనివారంతాసిల్దార్ కార్యాలయం వద్ద దీక్ష శిబిరం లో అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వానికి నిరసన ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకరరావు మాట్లాడారుఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి ప్రభావతి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడారు .అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్టు నాయకులు అక్కమ్మ, ఎం రమణి, సిహెచ్ దేవి, ఈశ్వరమ్మ, సత్య, ఉమా తదితరులు ఆధ్వర్యంలో జరిగింది.

# నిరుద్యోగులను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**- మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి.- ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి**
**- అఖిలభారత యువజన సమైక్య**




**శ్రీకాకుళం /నరసన్నపేట, జనవరి 13, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ సమస్య పరిష్కరించడం లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విఫలం చెందారని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలనీ అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడా యుగంధర్, ఏ ఐ వై ఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, ఏఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి లు అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని నిరుద్యోగులను నమ్మించి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకపోగా డిగ్రీలు,పీజీ, డిప్లొమా చేసిన నిరుద్యోగులను లిక్కర్ మార్ట్, చికెన్ మార్ట్, మటన్ మార్ట్ లలో ఉద్యోగాలు ఇస్తామని చెప్పడం నిరుద్యోగులను అవమానించడమే అవుతుందనీ అన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.35 లక్షల పోస్టుల భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో న్ని ఖాళీ పోస్టులు ఉన్నాయో రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయలని, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నేను ఉన్నాను నేను విన్నాను అధికారంలోకి రాగానే ప్రభుత్వ శాఖల్లో నోటిఫికేషన్ విడుదల చేస్తాను ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి నిరుద్యోగ యువతరం మోసం చేశారని జాబ్ క్యాలెండర్ పేపర్లకే పరిమితమైన తప్ప ఆచరణలో ఏ విధమైనటువంటి ఉద్యోగాలు భర్తీ జరగలేదని డీఎస్సీ విషయంలో నిరుద్యోగ యువతరం మోసం చేసారనిఅన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 50,667 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎస్జిటిలతో అదనపు తరగతులు నిర్వహిస్తూ డీఎస్సీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం చేయడంతో పాటు జాతీయ విద్యా విధానం పేరుతో అనేక ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేసి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాల్సిన అవసరం లేదంటూ ప్రభుత్వం పెద్దలు మంత్రులు వెల్లడించడం సరికాదని నిరుద్యోగ యువత వేలాది రూపాయల ఖర్చు పెట్టుకుని డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తుందని డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలని, రాష్ట్ర వ్యాపితంగా అనేక ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ముఖ్యంగా విద్య,వైద్య, ఆర్థిక శాఖలో ఖాళీ పోస్టుల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు అరవింద్, రాజేష్, రవి, సత్యం, రామమూర్తి యువత పాల్గొన్నారు.

## బాధిత గిరి కుటుంబాలను 15లక్షల పరిహారం అందజేత

**వి మాడుగుల, జనవరి 13, మేజర్‌న్యూస్:** నవంబర్ 2న మండలంలోని ఘాట్ రోడ్ జంక్షన్ లో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర సభకు వచ్చి తిరుగు ప్రయాణంలో జరిగిన వాహన ప్రమాదంలో అవురువాడ పంచాయతీ పెద్ద గౌరిగడ్డ గ్రామానికి చెందిన గిరి మహిళలు కొప్పల దేవుడమ్మ, కిల్లా కిలబోయిన రాజులమ్మ, బీడీ జానలక్ష్మి లకు స్వల్ప గాయాలైన విషయం తెలిసిందే. అనంతరం వారు విశాఖపట్నం ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. దీంతో ఉపముఖ్య మంత్రి బూడి ముత్యాలనాయుడు చొరవ తీసుకొని సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఈ విషయాన్ని వివరించగ ప్రభుత్వం తరపున 5లక్షల రూపాయల చొప్పున ముగ్గురికి 15లక్షల ప్రమాద పరిహారం మంజూరు చేశారు. ఈ మేరకు బాధితులకు ఈ చెక్కులను అందించారు. గతంలో వీరికి వైసిపి పార్టీ తరపున ఈ ముగ్గురికి ఒక్కొక్కరికి లక్ష చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# నేడు భోగి పండుగ

**వంగర, జనవరి 13, మేజర్‌న్యూస్:** నేడు ఆదివారం నాడు వేకువ జామున భోగ,బాగ్యాలనిచ్చే భోగి పండగలను అంతటా జరుపుకొంటారు. తెలుగు ప్రజలు జరుపుకునే అతి పెద్ద పండుగల్లో మకర సంక్రాంతి ఒకటిగా చెప్పక తప్పదు .సూర్య దేవుడు ధనస్సు రాశి నుంచి మకరంలోకి ప్రవేశించే సమయాన్ని 'మకర సంక్రాంతి' అంటారు. ఈ పండుగకు ఒకరోజు ముందు 'భోగి' పండుగను జరుపుకుంటారు. దక్షిణ యానానికి భోగిని చివరి రోజుగా పరిగణిస్తారు. ఇదే రోజున సాయంకాలం సమయంలో చిన్నారులపై భోగి పళ్లను పోస్తారు. భోగి రోజు సాయంకాలం సమయంలో బొమ్మలకొలువును కూడా జరుపుతారు. హిందూ మత విశ్వాసాల ప్రకారం, ప్రధాన పండుగలకు ముందు వచ్చే రోజులన్నీ భోగి కిందే భావిస్తారు. మహా శివరాత్రి ముందు శివ భోగి, నరక చతర్దశి అయితే దీపావళి భోగి, మహర్నవమి దసరా భోగి, అంటే పండుగకు ముందు వచ్చే కాలాన్ని భోగిగా పిలుస్తారు. ఇదిలా ఉండగా సరిగ్గా భోగి రోజు మంటలెందుకు వేస్తారు? భోగి రోజున చిన్నారుల నెత్తిన పళ్లను ఎందుకు పోస్తారు?